


# ఇదినిజం

సాయంకాలం దినపత్రిక

RNI Regd.No: APTEL/2012/45871

పొట్టిశ్రీరాములు నెల్లూరు | సంపుటి : 19 | సంచిక: 289 | ఎడిటర్: మాదాల వెంకటశేషగిరి | ఆదివారం 28 జూన్ 2026 | పేజీలు : 08 | వెల: 02


# వారి నిర్లక్ష్యం వల్లే వెలిగొండ ఆలస్యం..

## 2027 నాటికి పనులన్నీ పూర్తి: సీఎం చంద్రబాబు



మార్కాపురం, జూన్ 27 (ఇదినిజం ప్రతినిధి):నాలుగు జిల్లాల తలరాతలు మార్చే ప్రాజెక్టు వెలిగొండ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శనివారం దోర్నాల మండలం గంటావానిపల్లిలో వెలిగొండ ప్రాజెక్ట్ నిర్వాసితులు, రైతులతో సీఎం సమావేశమయ్యారు. అనంతరం మాట్లాడుతూ.. నీళ్లు లేక చాలా మంది ఫ్లోరైడ్ వాటర్ తాగుతున్నారని.. కృష్ణా నదీ జలాలు ఈ ప్రాంతానికి వస్తాయని ఎవరూ ఆలోచన చేసి ఉండరని తెలిపారు. రాయలసీమ, మార్కాపురం ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకురావాలని ఎన్టీఆర్ ఆలోచన చేశారని గుర్తుచేశారు. 1996 మార్చి 26న వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించామని.. రూ.900 కోట్లు పునరావాసం కోసం కేటాయించామని అన్నారు. రూ.300 కోట్లు మొదటి విడతలో నిర్వాసితులకు ఇస్తున్నామని చెప్పారు.

**ఆదర్శ టౌన్‌షిప్‌గా పునరావాస కాలనీ..**

ఏపీలో చాలా ఇబ్బందులు ఉన్నాయని సీఎం అన్నారు. నక్సలిజంపై పోరాటం చేశానని.. క్లైమోర్ బాంబులు పెడితే వేంకటేశ్వరస్వామి తనను కాపాడారన్నారు. గత పాలకులు రూ.10 లక్షల కోట్లు అప్పులు పెట్టిపోయారని విమర్శించారు. 3,351 వెలిగొండ నిర్వాసిత కుటుంబాలకు రూ.300 కోట్లు జమ చేశామన్నారు. నిర్వాసితుల త్యాగం వృథా కాదని.. అందరికంటే మెరుగైన జీవితం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. వెలిగొండ ప్రాజెక్టుపై ఈ టర్మ్‌లో రూ.3,900 కోట్ల వ్యయం అవుతోందన్నారు. 2027 నాటికి మిగిలిన పనులన్నీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఫేజ్-1, ఫేజ్-2 పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇడుపూరు, గోగులదిన్నే, తోకపల్లి తదితర పునరావాస కాలనీల్లో మౌలిక వసతులు పూర్తి చేశామన్నారు. మార్కాపురానికి ప్రత్యేక జిల్లా ఇచ్చామని.. కలెక్టరేట్ కూడా పునరావాస కాలనీ పక్కనే వస్తుందని తెలిపారు. పునరావాస కాలనీ భవిష్యత్తులో ఆదర్శ టౌన్‌షిప్‌గా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

**డిజిటల్ మోసాలుగా.. వైసీపీ మోసాలు..**

4.47 లక్షల ఎకరాలకు సాగునీరు.. 23 లక్షల మందికి తాగునీరు అందేలా వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోందని సీఎం తెలిపారు. 43.5 టీఎంసీల నీటిని వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. సుంకేసుల, గొట్టిపడియ డ్యామ్‌లకు రూ.120 కోట్ల పరిపాలనా అనుమతి ఇచ్చామని.. రూ.98 కోట్లతో సుంకేసుల పనులను ప్రారంభించినట్లు చెప్పారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే వెలిగొండ ఆలస్యమైందని విమర్శించారు. పదేళ్ల ముందే ప్రాజెక్టు పూర్తయి ఉంటే రైతుల జీవితాలు మారిపోయేవన్నారు. గొడ్డలి పార్టీ మోసాలు డిజిటల్ మోసాలుగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఎన్నికల ముందు డ్రామాలు, మోసాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. డిజిటల్ అరెస్ట్ మోసాల తరహాలో వైసీపీ మోసాలు అంటూ దుయ్యబట్టారు. 2024లో కేటాయించిన నిధులను గత ప్రభుత్వం సరిగా వినియోగించలేదన్నారు. టన్నెల్-2లో యంత్రం చిక్కుకుపోయినా తొలగించకుండా ప్రారంభోత్సవం చేశారని విమర్శించారు. నిర్వాసితులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**హార్టికల్చర్ హబ్‌గా మార్కాపురం..**

ప్రాజెక్టుల కోసం భూములు ఇచ్చిన రైతులకు నష్టం జరగనివ్వమని.. బాధిత రైతులందరికీ న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వెలిగొండ ప్రాజెక్టుతో నాలుగు జిల్లాల అభివృద్ధి, భూముల విలువ పెరుగుతుందని చెప్పారు. ప్రతి నిర్వాసిత కుటుంబానికి పూర్తి న్యాయం చేస్తామన్నారు. వెలిగొండ పెండింగ్ బిల్లులన్నీ చెల్లించామని తెలిపారు. మార్కాపురం జిల్లాకు కరువు పరిస్థితులు తెలిసిన కలెక్టర్‌ను నియమించామని.. ఈ ప్రాంతంలో హార్టికల్చర్‌కు పెద్దపీట వేస్తామన్నారు. మార్కాపురాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని అన్నారు. హార్టికల్చర్ అభివృద్ధికి రూ.1 లక్ష కోట్ల ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. రూ.40 వేల కోట్లు ప్రభుత్వం, రూ.60 వేల కోట్లు ప్రైవేట్ పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలతో స్థానిక యువతకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఎఫ్‌పీఓల ద్వారా రైతుల ఆదాయం పెంచే చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

**పోలవరం ఆలస్యం ఏపీపై ఆర్థిక భారం..**

రామాయపట్నం పోర్టు, ఎయిర్‌పోర్ట్‌తో ఎగుమతులకు అవకాశముందని సీఎం అన్నారు. రోడ్లు, రైల్వే కనెక్టివిటీతో ప్రాంత అభివృద్ధి వేగవంతం చేస్తామన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో రైతులకు ఏడాదికి రూ.20 వేల సాయం అందిస్తున్నామని.. మైక్రో ఇరిగేషన్‌కు మళ్లీ ప్రోత్సాహం అందిస్తామన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు రూ.24 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. హంద్రీ-నీవా పూర్తి చేసి చివరి ప్రాంతాలకు నీళ్లు అందించామని వెల్లడించారు. పోలవరం ఆలస్యం వల్ల రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం పడిందన్నారు. అమరావతిని నిలిపివేయడం రాష్ట్రానికి నష్టమన్నారు. 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారని గుర్తుచేశారు. రాష్ట్ర అభివృద్ధికి రాజధాని అత్యంత కీలకమన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం హైదరాబాద్‌ను తీర్చిదిద్దామని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టుతో రైతుల జీవితాలు మారతాయని ధీమా వ్యక్తం చేశారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తున్నామన్నారు. కులం, మతం ఆధారంగా కాకుండా అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అన్నారు.

**ఐదు నదుల అనుసంధానంతో..**

తెలుగుదేశం ప్రభుత్వంలోనే మార్కాపురం అభివృద్ధి జరిగిందని చంద్రబాబు తెలిపారు. తుంగభద్ర డ్యాం గేట్ల మరమ్మతులతో నీటి వృథాను అడ్డుకున్నామన్నారు. 33 కొత్త గేట్లను ఏర్పాటు చేసి ముగ్గురు ముఖ్యమంత్రులం జాతికి అంకితం చేశామని తెలిపారు. గంగా, కావేరి నదుల అనుసంధానం అవసరమన్నారు. దేశంలో విద్యుత్ గ్రిడ్ వ్యవస్థతో విద్యుత్ కొరత సమస్య తగ్గిందని చెప్పారు. సెల్‌ఫోన్ విప్లవం వల్ల ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువయ్యాయన్నారు. రైతుల్లో అభివృద్ధి దిశగా ఆలోచనా విధానం మారాలని సూచించారు. 2027 కల్లా పోలవరం పూర్తి చేస్తామని ప్రకటించారు. అక్కడి నుంచి నల్లమల సాగర్‌కు నీళ్లు తీసుకువస్తామన్నారు. అవసరమైతే నల్లమల సాగర్ నుంచి లిఫ్ట్ పెట్టి కావేరికి కూడా నీళ్లు ఇవ్వొచ్చన్నారు. దీని వలన ఐదు నదులు అనుసంధానం అవుతాయని.. నాలుగు రాష్ట్రాలు బాగుపడతాయని చెప్పుకొచ్చారు.

**వెలిగొండ ప్రాజెక్టు రైతులు ఏపీకి ఆదర్శం..**


'మార్కాపురం జిల్లా అభివృద్ధి చేసే బాధ్యత నాది. మీ కంటికి కనిపించే నాయకుల్ని చూడొద్దు.. నన్ను చూడండి, పార్టీని చూడండి , ఎన్డీయే కూటమిని చూడండి. మీ ఆమోదం లేకపోతే ఎవరినీ నేను ఆమోదించను. అందరూ ఆమోదించే వ్యక్తి దొరకడం కూడా కష్టమే. పోలవరం నిర్వాసితులు త్యాగం చేశారు. అందుకే ఒకే నియోజకవర్గానికి ఒక జిల్లా ఇచ్చాను. వెలిగొండ ప్రాజెక్టు రైతులకు కూడా న్యాయం చేస్తాం. వెలిగొండ ప్రాజెక్టు రైతులు రాష్టానికి ఆదర్శం' అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## 85 వేల మంది అక్కాచెల్లెమ్మల జీవితాలతో చంద్రబాబు చెలగాటం : వైఎస్ జగన్




అమరావతి, (ఇదినిజం ప్రతినిధి):గవర్నమెంట్ స్కూళ్లలో మధ్యాహ్న భోజనం వండుతున్న దాదాపు 85 వేల మంది అక్కాచెల్లెమ్మల జీవితాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు చెలగాటం ఆడుతున్నారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ విమర్శించారు. దాదాపు 20 ఏళ్లకు పైబడి పనిచేస్తున్నవారు వీరిలో చాలామంది ఉన్నారని, ఇప్పుడు స్మార్ట్ కిచెన్స్ పేరుతో తన పార్టీవారి పొట్టలు నింపుతూ అక్కచెల్లెమ్మలను మాత్రం రోడ్డున పడేసే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఇందులో భాగంగా ఇప్పుడు వారికి ఇవ్వాల్సిన జీతాలు గత రెండు నెలలుగా బకాయిపెట్టారని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో మధ్యాహ్న భోజనం కార్మికులకు రూ.వేయి ఉండే జీతాన్ని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.3 వేల వరకు పెంచామని జగన్ తెలిపారు. ఎన్నికల తర్వాత అధికారంలోకి వస్తే మరింత మేలు చేస్తామని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు స్మార్ట్ కిచెన్స్ పేరుతో వారిని తొలగించి వారి జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నారని విమర్శించారు. మధ్యాహ్న భోజన కార్మికుల తరఫున పోరాడుతామని, వారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే బకాయిపెట్టిన వారి జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. ఇచ్చిన మాట మేరకు వారి జీతాలను కూడా పెంచాలని అన్నారు.

## అవును.. పెనుకొండ మా జాగీరే..: మంత్రి సవిత



పెనుకొండ(అనంతపురం):(ఇదినిజం ప్రతినిధి): 'అభివృద్ధి, సంక్షేమం విషయంలో పెనుకొండ మా జాగీరే. మా తాత, మా నాన్న, నేను పుట్టింది ఇక్కడే. ఇది నా జాగీరే' అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉష శ్రీచరణ్ తనపై లేనిపోని ఆరోపణలు చేశారని, 'పెనుకొండ నీ అబ్బ జాగీరా?' అని బహిరంగ సభలో ప్రశ్నించారని అన్నారు. ఉష శ్రీచరణ్ వ్యాఖ్యలపై మంత్రి ఘాటుగా స్పందించారు. పెనుకొండలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆమె మాట్లాడారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కూటమి ప్రభుత్వమని అన్నారు. అభివృద్ధిని చూసి వైసీపీ నాయకులు తట్టుకోలేకపోతున్నారని అన్నారు. పెనుకొండకు సేవచేసే భాగ్యాన్ని సీఎం చంద్రబాబు తనకు ఇచ్చారని, అభివృద్ధిలో తన తండ్రిబాటలో దూసుకుపోతున్నానని అన్నారు. కాబట్టి పెనుకొండ తన జాగీరేనని అన్నారు. నియోజకవర్గంలోని సీఎం సహాయనిధి లబ్ధిదారులకు ఆమె చెక్కులు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నియోజకవర్గంలో 1306 మందికి రూ.13.45 కోట్లు సీఎం సహాయనిధి చెక్కులు ఇచ్చానని తెలిపారు. తాజాగా 121 మందికి రూ.1.15 కోట్లు మంజూరుకావడంతో లబ్ధిదారులకు చెక్కులు ఇచ్చానని వెల్లడించారు.

## రెండేళ్లలో 500 నగరాలకు 'భారత్ ట్యాక్సీ' సేవలు: అమిత్ షా



ఢిల్లీ :(ఇదినిజం ప్రతినిధి): హోం మంత్రి అమిత్ షా గుజరాత్‌లో తాజాగా భారత్ ట్యాక్సీ సేవలను ప్రారంభించారు. కోఆపరేటివ్ మోడల్‌లో డ్రైవర్లే భాగస్వాములుగా ఉండే ఈ యాప్ ప్రారంభ వేడుకల్లో హోం మంత్రి ప్రసంగిస్తూ ట్యాక్సీ సేవలు ప్రస్తుతం నిత్యావసరంగా మారాయని అన్నారు. ఇటీవల కాలంలో ఈ రంగం గణనీయంగా విస్తరించిందని అన్నారు. ప్రస్తుతం ద్విచక్రవాహనాలు కూడా బైక్ ట్యాక్సీలుగా కుంభమేళా లాంటి భారీ ఈవెంట్స్‌లో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. రెండేళ్లలో 500 నగరాలకు ఈ ట్యాక్సీ సేవలు విస్తరిస్తాయని చెప్పారు.ఈ సందర్భంగా ప్రైవేటు రైడ్ హెయిలింగ్ యాప్స్‌పై కూడా విమర్శలు గుప్పించారు. కార్పొరేట్ యాప్‌లు ఒక క్రమపద్ధతితో శ్రమదోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. రవాణా ఆపరేటర్లను డ్రైవర్లుగా పిలవడం కంటే సారథులని పిలుస్తానని చెప్పారు. ప్రైవేటు ఆపరేటర్లే అధిక శాతం లాభాలు దండుకుని వర్కర్లను వేధించిన ఘటనలు ఉన్నాయని అన్నారు. భారత్ ట్యాక్సీలో ఇలాంటి శ్రమదోపిడీ ఉండదని హోం మంత్రి హామీ ఇచ్చారు. ఒక న్యాయమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని అన్నారు. వినియోగదారులు, డ్రైవర్లకు ఎలాంటి నష్టం చేకూర్చని వ్యవస్థ ఇదేనని అన్నారు.

## తప్పు ఎవరు చేసినా తప్పే..

### కులం ఆధారంగా చూడొద్దు: పవన్ కల్యాణ్



అమరావతి, జూన్ 27 (ఇదినిజం ప్రతినిధి): గాదె సాయికృష్ణ వివాదంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. కృష్ణలంకలో ఒక గొడవ జరిగితే క్రిమినల్‌కు కులాన్ని ఎలా అంటగడుతున్నారని ప్రశ్నించారు. తప్పు ఎవరు చేసినా.. ఏ కులం వారు చేసినా.. తప్పే కదా అని నిలదీశారు. కాపు అయితే ఒప్పు.. ఇంకొకరు అయితే తప్పు అవుతుందా అని ప్రశ్నించారు. తనకు పేపర్లు, ఛానళ్లు లేవని.. జనసైనికులే తన మీడియా అని వ్యాఖ్యానించారు. ఇలాంటి అంశాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అన్నివర్గాలను సమానంగా చూడటమే సామాజిక న్యాయమని తెలిపారు.

**అధికారం ఎప్పుడూ వాళ్ల చేతిలోనే ఉండాలా..?**

కుల రాజకీయం పొలిటికల్ విక్టరీ అవుతుందేమో గానీ.. సామాజిక విక్టరీ కాదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అధికారం ఎప్పుడూ జగన్ అండ్ కో చేతిలోన్ట ఉండాలా అని ప్రశ్నించారు. వైసీపీ వాళ్లను చూడాలి.. ప్రతి అంశంలోనూ కులాన్ని, మతాన్ని కూడా వాడతారని ఎద్దేవా చేశారు. వైసీపీలో పనిచేసిన నాయకులు మన వేదిక మీద ఉన్నారని ప్రస్తావించారు. వీరు దిగజారి మాట్లాడిన దాఖలాలు ఎప్పుడైనా చూశారా అని ప్రశ్నించారు. వైసీపీలో ఇతర నేతలు నోరు తెరిస్తే అసభ్య వ్యాఖ్యలే చేస్తారని.. వ్యక్తిత్వ హననాలు చేస్తారని చెప్పుకొచ్చారు. బాలినేని శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ మనిషి.. ఆయన విలువలతో మాట్లాడారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

**దేశానికి సేవ చేసే వారిని ప్రోత్సహిస్తా..**

18వేల మంది సాధక్‌లను కలవాలనేది తన భావన అని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. ప్రతి ఊరిలో బాధ్యతలు అప్పగించిన నాయకుడు.. అక్కడ 2వేల మంది ప్రజలకు తెలిసి ఉండాలని తెలిపారు. ఎమ్మెల్సీ నాగబాబును అరకుకు పంపించామని.. ఆయన జనాలతో మాట్లాడతారని.. ప్రకృతిని సంరక్షిస్తారని అన్నారు. పల్నాడుకు బాలినేని శ్రీనివాసరెడ్డి కరెక్టు అని భావించి.. ఆ బాధ్యత అప్పగించామని చెప్పారు. కాకినాడను తట్టుకోవాలంటే.. సామినేని ఉదయభాను కరెక్టు అని భావించామని తెలిపారు. మంత్రి కందుల దుర్గేశ్‌ని అమలాపురం పంపితే బంధువులు ఎక్కువ అని అన్నారని చెప్పారు. మొహమాటానికెళ్లి.. ఎవరినైనా పెట్టాల్సి వస్తుందేమేనని ఆయన అన్నారని చెప్పారు. కానీ ఈ విషయంలో పని చేసే వారికే ప్రాధాన్యం అనేది ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. 'పుష్కర కాలం పాటు మీరంతా నలిగారని.. మీరు ఏపని చేస్తున్నారో కాదు.. దేశానికి సేవ చేసే వారిని ప్రోత్సహిస్తా' అని స్పష్టం చేశారు.

RNI Regd.No: APTEL/2012/45871
ఈ దినిజం సాయంకాలం దినపత్రిక

# సంపాదకీయం

ఆదివారం 28 జూన్ 2026

## ఆర్.ఎస్.ఎస్ కు ఎప్పుడు మినహాయింపులిచ్చారు

ఆర్.ఎస్.ఎస్ అంటే హిందూ ధర్మమని-హిందూ ధర్మమంటే ఆర్.ఎస్.ఎస్- అనీ రాజ్యాంగంలో లేదే, పోనీ మధ్యలో రాజ్యాంగ సవరణ ఏమైనా చేశారా లేదే- దేశంలోని హిందూ సమాజం యావత్తూ 'ఆరెస్సెస్సే మా అధికార ప్రతినిధి' అని ఏకకంఠంతో ఎప్పుడైనా ఎక్కడైనా నినదించారా లేదే. గతంలో ఆర్.ఎస్.ఎస్ మూడుసార్లు నిషేధానికి గురైన విషయం ఈ దేశ ప్రజలకు గుర్తుంది. నిజానికి గత ప్రభుత్వాలే పట్టుబట్టి ఆరెస్సెస్‌ను ఈపాటికి రిజిస్టర్ చేయించాల్సింది. చేయించక పోయినందువల్లనే ఇప్పుడు దేశంలోని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను లేవనెత్తింది. ఈ సంస్థకు మినహాయింపులెందుకూ ఇది జాతి నిర్మాణంలో ఏం పాలు పంచుకుందనీ దేశ స్వాతంత్ర్యంలో పాలు పంచుకోని సంస్థ. బ్రిటీషు వారికి క్షమాపణా పత్రాలు రాసి బతుకు జీవుడా అని బతికి పోయిన సంస్థ. ఆర్.ఎస్.ఎస్ బిల్డింగులు కడుతూ ఉంది. నిధులు సేకరించుకుంటూ ఉంది. క్రయ విక్రయాలు చేస్తూ ఉంది. విరాళాలు సేకరిస్తూ ఉంది. తనదైన భావజాలం గలవారిని బ్యూరోక్రసీలోకి, న్యాయ వ్యవస్థలోకి పంపిస్తోంది. నేరుగా రాజకీయాలను ప్రభావితం చేస్తోంది. ఇన్ని కార్యక్రమాలు చేస్తున్నప్పుడు అధికారికంగా రిజిస్టర్ చేసుకోవాల్సిన అవసరం ఉంది కదా రిజిస్టర్ చేయించుకోకుండా దేశంలో ఏ చిన్న సంస్థ కూడా పనిచేయడం లేదు. మరి ఇంత పెద్ద సంస్థ అయ్యుండి, లావాదేవీల లెక్కలు చూపాల్సిన బాధ్యత, ఆడిట్ చేయించుకోవాల్సిన బాధ్యత వుండదా ఇవన్నీ కాకుండా మోహన్ భగవత్-ఆర్.ఎస్.ఎస్ చీఫ్‌కు ఎక్కడికి వెళ్లినా జడ్ ప్లస్ రక్షణను ప్రభుత్వం ఎందుకు కల్పిస్తోంది ఈ దేశ ప్రజలు కట్టిన పన్నుల నుంచే కదా ప్రభుత్వం ఆ ఖర్చు భరిస్తుంది ఆయన ప్రభుత్వంలో భాగం కాదు. ఏ హోదా లేదు. మరెందుకీ జడ్ ప్లస్ రక్షణఎన్నో మైనార్టీ సంస్థల ఆర్థిక మూలాలను ధ్వంసం చేసి, వాటిని మూయించేస్తున్న ప్రస్తుత ప్రభుత్వం, తమకు వెన్నెముకగా ఉన్న సంస్థ లెక్కల చిట్టా మాత్రం ఎందుకు విప్పదూ ఇది ఒకటి కాదా కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలలో ఇదీ ఒకటి కాదా రూలు- అంటే, అందరికీ ఒకే రూలు వర్తిస్తుంది కదా ఆర్.ఎస్.ఎస్ కు ఎవరు ఎప్పుడు మినహాయింపులిచ్చారూ ఆ వివరాలు ప్రజలకు తెలియజేయాలి కదా కర్ణాటక హోం మంత్రి ప్రియాంక్ ఖర్గే ఆర్.ఎస్.ఎస్ చీఫ్‌కు రాసిన ఉత్తరంతో అనేక ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి- దేశంలోని ఏ సంస్థ అయినా, ఏ ఆలోచనా ధోరణికి చెందినదైనా చిన్నదైనా, పెద్దదైనా అది తప్పకుండా రిజిస్టర్ అయి ఉండాలి! 1. అన్ని విషయాలు పారదర్శకంగా ఉండాలి. 2. ఆర్థిక వనరుల వివరాలు ప్రభుత్వానికి వెల్లడించాలి. టాక్స్ కట్టాలి. 3. జవాబుదారీతనం తప్పనిసరి!ప్రజల్ని ప్రభావితం చేస్తున్న ఎన్నో సంస్థలు రిజిస్టర్ అయిన సంస్థలే. అవి పారదర్శకంగా కూడా ఉంటున్నాయి. ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యమిస్తూ కొనసాగుతున్నాయి.

ఆర్.ఎస్.ఎస్ చెప్పుకునేది ఏమంటే - అది రాజకీయ సంస్థ కాదని. స్వచ్ఛందంగా నడుస్తున్న ఒక సాంస్కృతిక సంస్థ అని! ప్రభుత్వం నుండి నిధులు ఏవీ తీసుకోవడం లేదని! ఏ ప్రయోజనమూ పొందడం లేదని! అందువల్ల, ఇతర సంస్థల మాదిరిగా దీన్ని చూడగూడదు - అని! వాళ్లు చెప్పుకోవడం బాగానే ఉంది గాని, అందులో నిజం లేదు. ఎందుకంటే, ఇది కేవలం సాంస్కృతిక సంస్థ కాదు - రాజకీయాలు చేస్తోంది. ప్రభుత్వాన్ని ప్రభావితం చేస్తూ ఉంది. ప్రభుత్వం నుండి ఏ ప్రయోజనమూ పొందడం లేదన్నది పూర్తి అబద్ధం. వందేళ్లుగా ప్రభుత్వానికి పన్ను ఎగవేసింది. పైగా, దాని ఉనికే అక్రమం! ఇప్పటికైనా సక్రమం చేసుకుందామన్న స్పృహ లోకి రావడం లేదు. దౌర్జన్యపూరితంగానే కొనసాగుదామని అనుకుంటోంది. ఇవన్నీ నేరాలే. నేర చరిత్రగల పెద్ద సంస్థ ఆర్.ఎస్.ఎస్ -అని దేశ ప్రజలకు తెలిసిపోయింది. 'ఆర్.ఎస్.ఎస్ తన ఆదాయం లెక్కలు వివరించాలి' అని అడిగిన కర్ణాటక హోం మంత్రి ప్రియాంక్ ఖర్గేను ఉద్దేశిస్తూ బిజెపి ఎంపీ రమేష్ జిగజినాగి దారుణమైన వ్యాఖ్యలు చేశాడు. 'నువ్వు దళితుడివి. నీలాంటి దళితులకు ఆర్.ఎస్.ఎస్ ను ప్రశ్నించే హక్కు లేదు. ఆర్.ఎస్.ఎస్ ను ప్రశ్నించిన వాడు ఇంతవరకు జీవించి లేడు. నీకూ అదే గతి పడుతుంది' అంటూ బెదిరించాడు. ఈ ప్రకటన అతడి మూర్ఖత్వాన్ని బహిర్గతం చేసిందేగానీ, భారత ప్రజల ప్రశ్నలకు జవాబు ఇచ్చినట్లుగా లేదు. అయినా కోర్టులు ఏం చోద్యం చూస్తున్నాయి దాన్ని సుమోటోగా తీసుకుని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద ఆయన్ను లోపల ఎందుకు వేయించలేదూ గతంలో భారత ప్రభుత్వం ఆర్.ఎస్.ఎస్ ను మూడుసార్లు నిషేధించింది-అంటే అర్థమేమిటి ఈ సంస్థ ప్రభుత్వ చట్టాలకు ఒదిగి ఉండాల్సిందేనని సామాన్యులకు కూడా అర్థమవుతోంది! అయితే ఆర్.ఎస్.ఎస్, బిజెపి మేధావులకు ఇలాంటి చిన్న విషయాలు అర్థం కావు. వారి స్థాయి ఏమిటో తెలుసు కోవాలంటే, ఇటీవల అయోధ్య రామాలయంలో జరిగిన వందల కోట్ల దొంగతనం గూర్చి తెలుసుకోవాలి. ఆ ఆలయం ప్రభుత్వ పరిధిలోకి రాదు. ట్రస్టీలే దాన్ని నిర్వహిస్తున్నారు. అంటే ఎంచక్కా దొంగ చేతికే తాళం చెవి ఇచ్చినట్లు- రూ.200 నుంచి రూ.1400 కోట్ల దాకా అయోధ్య రాముడి గుడిలో దొంగతనం జరిగిందని వారి సభ్యుడే బయట పెట్టాడు. మరి ఈ దేశ చౌకీదారు, అతని సహాయకుడు యోగి ఏం చేస్తున్నట్లు రాముడి పేరు చెప్పి లోపల్లోపల దండుకుంటున్నారా అందుకే దేనికైనా రిజిస్ట్రేషన్- ప్రభుత్వ గుర్తింపు - పారదర్శకత-నైతికతతో కూడిన నడవడి అత్యవసరం!గతంలో రాముడి పేరు చెప్పి, రథయాత్రలు చేసి, అమాయక ప్రజల్ని ప్రభావితం చేసి, ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చింది ఇందుకేనా క్రమంగా వ్యవస్థల్ని నాశనం చేసి, మరోవైపు ఓట్ చోరి చేసి, ఇంకో వైపు ప్రజాస్వామ్యాన్నే ఖూనీ చేస్తున్నది ఇందుకేనన్నమాట!

## 'కాషాయ' క్రీడలో విలీనాలు, స్వాధీనాలు

ఒక రాజకీయ క్రమంలో ఆర్థికాంశాలు, ద్రవ్య వ్యవహారాలు తప్పక ప్రత్యక్షమవుతాయి. అయితే సమకాలీన సన్నివేశంలో ఇప్పుడు మనం చూస్తున్న స్థాయిలో ఈ రెండూ పూర్తిగా సమ్మిశ్రితమైపోవడం చాలా అసాధారణం. ఇదేదో యాదృచ్ఛికంగా జరుగుతున్నదేమీ కాదని బాగా లోతుల్లోకి వెళ్లి పరిశీలిస్తే అర్థమవుతుంది. భారత దేశంలో సంపద, ఆదాయం పంపిణీలో అసమానతలు అంతుపట్టని స్థాయికి చేరడం గురించి కొంత కాలంగా పదేపదే చాలా చర్చలు జరుగుతూనే వున్నాయి. కొద్దిమంది చేతుల్లోనే విపరీతంగా సంపదలు పోగుపడటం అన్నది పెట్టుబడిదారీ విధానం యొక్క సహజ సూత్రాల పర్యవసానమేమీ కాదు. ముగ్గురు నలుగురు కుబేరులతో భారత రాజ్యం కమ్మక్కు అయిన ఫలితమది. మనం హిందూ రాష్ట్ర గురించి చాలానే మాట్లాడుకుంటున్నాము. కానీ భారత రాజ్యం కొద్దిమంది ఎంపిక చేసిన కుబేరుల ప్రయోజనాలను పెంచేయాలని పట్టుకు వేలాడ్డం కూడా అంతే నిజమన్నది మాసిపోదు. ద్రవ్య ప్రభుకూటమిగా గుర్తించబడే ఆ అతి కొద్దిమంది బృందానికి ఆయుధాలు అందిస్తున్నది రాజ్యం. నిజానికి ఈ ప్రభుకూటమి విధానాల నిర్దేశంలో ఎంత ప్రాబల్యం వహిస్తున్నదంటే ఇండియాను కార్పొరేట్ స్వామ్యం (కార్పొరేటోక్రసీ)గా ఇప్పుడు వర్ణించే స్థితి వచ్చింది. మనం స్థాపించాలనుకున్న, తీర్చి దిద్దాలనుకున్న లౌకిక, ప్రజాస్వామ్య రిపబ్లిక్ కు భిన్నమైన ఈ కార్పొరేట్ స్వామ్యం వచ్చి కూర్చుంది. మన సామ్రాజ్యవాద వ్యతిరేక స్వాతంత్ర్య పోరాట స్వభావానికి అనుగుణమైంది రిపబ్లిక్.



**అంతటా అదానీనే...**

ఈ పరిణామ క్రమంలో అదానీ గ్రూపు నిస్సందేహంగా ప్రధాన చోదక శక్తిగా, ప్రయోజనాల భోక్తగా ముందుకొచ్చింది. ఇటీవలనే మీడియాలో వచ్చిన ఒక కథనం ప్రకారం భారత ప్రభుత్వం దీర్ఘకాలిక బొగ్గు ఒప్పందాల విధానం చేపట్టిన 2024 నుంచి అదానీ గ్రూపు ప్రభుత్వ కాంట్రాక్టులు పొందుతున్నది. వీటి ద్వారా రానున్న పాతికేళ్లలో దానికి రూ.13.27 లక్షల కోట్లు లభిస్తాయి. ఇందులో ఒకటి తప్ప మిగిలినవన్నీ బిజెపి పాలిత రాష్ట్రాల నుంచే దక్కాయనేది ఏమీ ఆశ్చర్యం కలిగించదు. 2024 మార్చి 2026 జనవరి మధ్య అలాంటి దీర్ఘకాలిక కాంట్రాక్టుల కోసం 12 వేలం పాటలు నడిచాయి. వాటిలో ఎనిమిది బిజెపి పాలిత రాష్ట్రాలు. అదానీ గ్రూపు తనకు తానుగా గానీ లేక మరో బృందంలో భాగస్వామిగా గానీ వీటన్నిటినీ కైవశం చేసుకుంది. అధికార పత్రాలను పరిశీలించినపుడు ఈ రాష్ట్రాలలో టెండరు నిబంధనలను అదానీ గ్రూపునకు లబ్ధి చేకూర్చే విధంగా మార్చేశారని అర్థమవుతుంది. ఒక్కో విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో ప్రకటించిన టారిఫ్‌లు, వాటి కాలపరిమితి గమనించినపుడు రూ.13.27 లక్షల కోట్ల ఆదాయం సమకూరుతుందని అంచనా వచ్చింది. బొగ్గు ఇంధనంతో నడిచే ఈ కాంట్రాక్టులు ఇరవయ్యేళ్ల దీర్ఘకాల ఉత్పత్తి తీసుకునేలా ఆ రాష్ట్రాలను ముడివేసి పెడుతున్నాయి. ఒకవైపున ఇంధన రంగం శరవేగంగా మారుతున్నా ఈ కాంట్రాక్టులు మాత్రం ఆ విధంగా సాంకేతిక అవకాశాలను ఉపయోగించుకునే వీలు లేకుండా చేస్తున్నాయి. ఇటీవలి కాలంలో ప్రభుత్వ ధాన్యాల నిల్వల గోదాముల అప్పగింతపై పరిమితి తొలగించారు. తద్వారా ఇక్కడ కూడా అదానీ గ్రూపునకు చెందిన గోదాములు, నిల్వ కేంద్రాల ప్రవేశానికి నిర్వహణ నియంత్రణకు అవకాశం కల్పించేందుకే ఇదంతా ఉపయోగపడింది. మొత్తం నిల్వ సామర్థ్యంలో 60 శాతం వారికే అప్పగించబడింది. ఓడరేవుల నుంచి విమానాశ్రయాల వరకూ మరీ ముఖ్యంగా ఇంధనం, మీడియా రంగాలలో చాలా స్పష్టంగా అదానీల చేతుల్లోకి పోవడం చూస్తున్నాం. వ్యక్తిగతంగా మోడీ, రాజకీయంగా బిజెపి అంతకంతకూ దూసుకుపోవడం, అదానీ ఎదిగిపోవడం ఎలా జరిగిందో గతం నుంచీ 'పీపుల్స్ డెమోక్రసీ'లో మేము సవివరంగా చెబుతూ వస్తున్నాము. 'వైబ్రంట్ గుజరాత్ గ్లోబల్ సమిట్' సంరంభాల నిర్వహణతో ఇది మొదలైన తీరు పేర్కొన్నాము.

**అందుకే బుల్డోజర్**

ఈ నమూనా ప్రకారం చట్టవిరుద్ధమైన బుల్డోజర్ తరహా ప్రయోగంతో విభిన్న రాజకీయ వాస్తవాలను ఒకే గొడుగు కింద కుక్కడం తప్పనిసరి అవసరంగా మారుతుంది. ప్రతిపక్ష శ్రేణుల్లో కొత్త విలీనాలు, స్వాధీనాల జోరు దాదాపు తుపానులా తయారైంది. ఇటీవలే ముగిసిన శాసనసభ ఎన్నికల ఫలితాలతో ఇది ఊపందుకుంది. 2024 సాధారణ ఎన్నికలకు ముందు బిజెపి లోక్‌సభలో 400 స్థానాలకు మోపు పెట్టింది. అయితే తన మిత్రులతో కలసి 300 స్థానాలు కూడా తెచ్చుకోలేకపోయినప్పటికీ ఆర్ఎస్ఎస్, బిజెపి లు ఏ మాత్రం వెనక్కి తగ్గలేదు. కార్పొరేట్ రంగంలో మనం చూసే విలీనాలు, సంలీనాల పద్ధతినే రాజకీయ రంగంలోనూ బరితెగించి అమలు చేస్తున్నది. కార్పొరేట్ల అభివృద్ధి ప్రత్యేకించి అదానీల ముందడుగు, రాజకీయ వ్యవస్థపై బిజెపి ఉక్కు పట్టు బిగునుకోవడంతో సన్నిహితంగా ముడిపడి వుంది. సంపద, రాజకీయ ఆధిక్యత కేంద్రీకృతం కావడం ఒకే కేంద్రకంగా జరగడం ఇప్పుడు ఎవరి దృష్టి నుంచి తప్పించుకోలేనిదిగా జరుగుతున్నది. ఈ ఆధిక్యత స్థాపనను ఇలాగే కొనసాగించుకోవడానికి గాను పార్లమెంటులోనూ సభ్యుల సమీకరణ క్రీడ అవసరమైంది. కనుక బిజెపి ప్రయోజనాల సాధనకు అనుగుణంగా భారత ఎన్నికల కమిషన్‌తో మాయాజాలం చేయడం కూడా చాలా లోతైన సంబంధం కలిగివుంది.

**హిందూత్వ దృక్పథం మేరకే**

సామాజిక, రాజకీయ, మతపరమైన అనుబంధాలను బట్టి ఓటర్లను ఎంపిక చేసుకోవడమనేది హిందూత్వ ప్రాపంచిక దృక్పథంతో పూర్తిగా అమరిపోతుంది. ఈ ప్రక్రియతో పాటుగానే జాతీయ జనాభా మిషన్ స్థాపించేందుకు చొరవ తీసుకోవడం కూడా దీనికి సమాంతరంగా జరిగిందే. భారతదేశంలో చొరబాటుదార్లు నిండిపోవడంతో ప్రమాదం వచ్చిపడుతున్నదనే కట్టుకథలు ఇందుకు ఆధారంగా నిలిచాయి. అయితే దీంతోపాటు పార్టీల అంతర్గత వ్యవస్థలలోనూ నిజంగానే లొసుగులు వున్నాయని చెప్పాల్సి వుంటుది. వాటిలో కొన్ని తృణమూల్ కాంగ్రెస్ వంటివి ఇతర పార్టీలను దిగమింగే పద్ధతులతో తప్పు చేశాయి. అయితే దాన్ని బట్టి ఆర్ఎస్ఎస్, బిజెపి లు అన్నిటినీ ఆక్రమించే కేంద్రీకృత క్రీడను తక్కువగా చూడటానికి లేదు. ఇలాంటి ప్రక్రియ వల్ల అంతర్గతంగా అసలు ప్రజాస్వామ్య భావన మనుగడకే ముప్పు వచ్చి పడవచ్చని నొక్కి చెప్పవలసి వుంది. ప్రజాస్వామ్యం బతకాలంటే బహుళ పార్టీల ఉనికి, పౌరులకు రాజకీయ ఎంపిక స్వేచ్ఛ వుండటం తప్పనిసరి అవసరం. జాతీయోద్యమంలో ఒక పార్టీకే అత్యధిక ప్రాబల్యం వున్నప్పటికీ సమాన అవకాశాలు కల్పించే రాజకీయ వ్యవస్థ పునాది ప్రాతిపదికతో రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు చేసింది. ఇప్పుడు ఎన్నికల సంఘం ఎవరు ఓటు చేయాలో నిర్ధారించే కొత్త పోకడలు వయోజన సార్వత్రిక ఓటింగు అనే రాజ్యాంగ హక్కును పూర్తిగా తోసిపుచ్చుతున్నది. మోసపూరితమైన విలీనాలు, స్వాధీనాలతో ఫిరాయింపుల క్రీడను పక్కకు నెట్టేస్తున్నది. మన రాజకీయ ప్రక్రియ కొత్త ముఖచిత్రం ఇలా తయారైందన్నమాట.

**విశాల వేదికగా..విస్తృత ప్రతిఘటనలు**

ఈ పరిణామాలకు విడివిడిగా స్పందించడం గాక కార్పొరేట్ హిందూత్వ దుర్మార్గ వ్యవహారాలను ప్రతిఘటించేందుకు ఒక విశాల ప్రాతిపదికన వేదిక రూపొందించుకోవాలి. ఇందులో కేవలం రాజకీయ పార్టీలనేగాక లౌకిక, ప్రజాస్వామిక రిపబ్లిక్‌ను కాపాడుకోవాలని ఆకాంక్షించే సంఘాలు, బృందాలు, వ్యక్తులు అందరూ కలసి రావాలి. ఈ సర్వంసహా కేంద్రీకరణ ధోరణిపై వివిధ తరగతులకు చెందిన ప్రజలు ఇప్పటికే వీధుల్లోకి వచ్చేశారు. విద్యార్థులు నిరసనలు తెల్పుతున్నారు. కార్మికులు తిరుగుబాటు బావుటా ఎగరేస్తున్నారు. ఈ ప్రతిఘటన పోరాటం అనేక స్థాయిల్లో ఆర్థిక సామాజిక, రాజకీయ, సైద్ధాంతిక స్థాయిల్లో జరుగుతుంది. ఒక్క తాటిపై కదలి ఢీకొన్న ప్రజాశక్తిని తట్టుకు నిలబడ్డ పాలకులు చరిత్రలోనే లేరు.


## ఆంక్షల చెర!

విపత్తులొచ్చినపుడు బాధితులకు ఆసరానివ్వడం, పేదలకు వైద్య సేవలు, విద్యా సౌకర్యాలు అందజేయడంలో కొన్ని స్వచ్ఛంద సంస్థలు విశేష కృషి చేస్తున్నాయి. అలాంటి స్వచ్ఛంద సంస్థలపై, ముఖ్యంగా విదేశీ నిధులతో పనిచేసే వాటిపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం దారుణం. ఎఫ్‌సిఆర్ఎ సవరణ నిబంధనలు-2026 ద్వారా అమలు చేస్తున్న మార్గదర్శకాలు కేవలం నిబంధనావళి మాత్రమే కాదు, స్వచ్ఛంద రంగాన్ని క్రమంగా నిర్వీర్యం చేయాలన్న వ్యూహం దాని వెనుక ద్యోతకమవుతోంది. విదేశీ విరాళాల నియంత్రణ కేంద్ర ప్రభుత్వ చట్టబద్ధమైన విధి. ఎఫ్‌సిఆర్ఎ చట్టం ద్వారా నియంత్రిస్తుంది. నియంత్రణ అనేది స్వచ్ఛంద, ధర్మబద్ధ, విద్యా సంస్థలు, మానవతా సేవా సంస్థల మనుగడను నిరోధించే ఆయుధంగా మారకూడదు. గత పదేళ్లలో ఎఫ్‌సిఆర్ఎ చట్టం అనేకసార్లు ప్రయోగించారు. 20 వేలకు పైగా సంస్థల నమోదులు రద్దయ్యాయి. అనంతపురం జిల్లాలోని ప్రముఖ సేవా సంస్థ 'ఆర్‌టిడి' నిధులను స్తంభింపజేసి ప్రజల నుండి ఒత్తిడి రావడంతో వెనక్కి తగ్గింది. ప్రముఖ పాత్రికేయుడు, న్యూస్‌క్లిక్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థను ఎఫ్‌సిఆర్ఎ నిబంధనలు ఉల్లంఘించారన్న అభియోగంతోనే ఏళ్ల తరబడి నిర్బంధించారు. తప్పుడు కేసులు పెట్టారని, ప్రబీర్ ఎఫ్‌సిఆర్ఎ చట్ట ప్రకారం అన్ని నిబంధనలను అమలు చేశారని ఢిల్లీ హైకోర్టు పేర్కొన్న విషయం జగమెరిగిందే! ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలిచిన వారిని వేధించడానికి ఎఫ్‌సిఆర్ఎ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారనడానికి ఇది ప్రబల నిదర్శనం. పార్లమెంటులో సిపిఎం రాజ్యసభ సభ్యులు డాక్టర్ జాన్ బ్రిట్టాస్ ఎఫ్‌సిఆర్ఎ గురించి అనేకసార్లు ప్రశ్నించినా ప్రభుత్వం నుండి జవాబు కరువైంది. 'రహస్య స్వభావం' అంటూ సమాచారమివ్వలేదు. పారదర్శకతకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. అయితే ఈ కఠిన నిబంధనలు ప్రభుత్వాన్ని సమర్థించే సంస్థలకు వర్తించవు. అసలు తమకు గుర్తింపు అవసరమే లేదని ధిక్కరిస్తున్న ఆర్ఎస్ఎస్ కు ఈ నిబంధనలు కల్పతరువుగా మారుతున్నాయి. వారు నిర్నిబంధంగా వ్యవహరిస్తుండగా అనేక సేవా సంస్థలు నష్టపోనున్నాయి. గత నెలలో బెంగళూరు పోలీసులు 'టిటిఐ' సంస్థ ఎఫ్‌సిఆర్ఎ నమోదు లేకుండా విదేశీ నిధులు స్వీకరించి, వాటిని మతపరమైన కార్యక్రమాలకు వినియోగించిందని దర్యాప్తు చేస్తున్నారు. గిరిజన, దళిత, మైనారిటీ తరగతులకు సేవలందిస్తున్న వందలాది సంస్థలు ఈ కొత్త నిబంధనల వల్ల ఆందోళనకు గురవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, విద్య, మహిళా సాధికారత కోసం కృషి చేసే సంస్థలను నేరగాళ్లుగా చిత్రీకరించడం తగునా కొత్త సవరణల్లో అత్యంత ప్రమాదకరమైన అంశం 'మత మార్పిడి' అనే పదాన్ని షెడ్యూల్‌లో చొప్పించడం. అయితే 'మత మార్పిడి' అనే పదానికి ఎఫ్‌సిఆర్ఎ చట్టంలో గాని, నిబంధనల్లో గాని, భారతీయ చట్ట చరిత్రలో గాని స్పష్టమైన నిర్వచనమే లేదు! అర్థం స్పష్టంగా లేని పదం చట్టంలో చేరినపుడు అది అధికారుల ఇష్టారాజ్య వివక్షకు దారితీస్తుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రతి వ్యక్తికి మత స్వాతంత్ర్యాన్ని హామీ ఇస్తోంది. ఆ హక్కుపై ఆంక్షలు విధించాలంటే చట్టం సుస్పష్టంగా ఉండాలి. కానీ ఈ సవరణ అందుకు పూర్తి విరుద్ధంగా ఉంది. ఈ నిబంధనలు ఆర్థిక జవాబుదారీతనాన్ని మించి సంస్థల కదలికపై నిఘాను పెంచుతున్నాయి. సంస్థ నిర్వహిస్తున్న వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ఖాతాలు, ప్రచురించిన రచనలు, నాయకుల వ్యాసాలు వీటన్నింటి వివరాలు ప్రభుత్వానికి సమర్పించాలి. ఇది కేవలం ఆర్థిక పారదర్శకత కాదు.. ఇది నిస్సందేహంగా మేధో నిఘా! జస్టిస్ కెఎస్ పుట్టస్వామి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సర్వోన్నత న్యాయస్థానం రాజ్యాంగపు ఆర్టికల్ 21 కింద గోప్యత ఒక ప్రాథమిక హక్కు, జీవించే హక్కుకు సంబంధించిన ముఖ్య భాగమని స్పష్టం చేసింది. ఏ ప్రభుత్వ జోక్యమైనా చట్టబద్ధత, ఆవశ్యకత, అనుపాతికత (ప్రపోర్షనాలిటీ) అనే పరీక్షలను తట్టుకోవాలని తీర్పు చెప్పింది. ఒక సంస్థ ఏ రాష్ట్రంలో పనిచేయాలో, దేనికోసం నిధులు ఖర్చు చేయాలో ముందుగానే చెప్పాలని సర్కారు వారి ఆదేశం.



## రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పక్కా ఏర్పాట్లు చేయండి..

**జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు.**




నెల్లూరు, జూన్ 27 :(ఇదినిజం ప్రతినిధి ): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జులై 1వ తేదీన చిల్లకూరు మండలం, పొన్నపరవారిపాలెం లో పర్యటించే అవకాశం ఉంది. అయితే ఇంకా అధికారికంగా మినిట్ టు మినిట్ అందాల్సి ఉంది. ఈ సందర్భంగా అధికారులందరు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనకు పక్కా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు రానున్న సందర్భంగా... శనివారం చిల్లకూరు మండలం, పున్నపువారిపాలెంలో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ , అధికారులతో కలసి జేసి మొగిలి వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్ధంగా గట్టి ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు.. పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. సమయం తక్కువ.ఉందని, అన్ని పనులను వేగవంతగా పూర్తిచేయలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఆర్డీవో అరుణ కుమారి, డిఆర్డీఏ, మెప్మా పిడీలు నాగరాజ కుమారి,కిరణ్ కుమార్, డిపివో వసుమతి, డీఎస్పీ గిరిధర్, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## షైనింగ్ స్టార్"" అవార్డుకు ఎంపికైన పెసల గోవర్ధన్

**నందవరం మోడల్ స్కూల్ విద్యార్థి ఘనత....**

మర్రిపాడు (ఇదినిజం ప్రతినిధి ):విద్యార్థులలో ప్రతిభను



ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన షైనింగ్ స్టార్స్ అవార్డు కు నందవరం మోడల్ విద్యార్థి పెసల గోవర్ధన్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ తెలియంజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థి గోవర్ధన్ అత్యున్నత ప్రతిభ కనబరిచి 593 మార్కులు సాధించి షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికయ్యాడని,ఈనెల 29వ తేదీన మంగళగిరిలో విద్యాశాఖ మంత్రి లోకేష్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోనున్నాడని,ఇది తమ పాఠశాలకు,ఉపాధ్యాయులకు ఎంతో గర్వకారణమని హర్షం వ్యక్తం చేస్తూ గోవర్ధన్ కు అభినందనలు తెలియజేశారు.

## ఆర్డీవోకు వినతిపత్రం అందించిన రైతు నాయకులు..



ఆత్మకూరు (ఇదినిజం ప్రతినిధి ):ఆత్మకూరులో పొగాకు రైతుల సమస్యలపై రైతు సంఘం నేతలు ఆర్డీవో బి. పావనిని కలిసి వినతిపత్రం అందించారు. సంఘటిత కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీకి ప్రయత్నించగా పలు ప్రాంతాలలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కిషన్ మోర్చాలోని రైతు సంఘం నేతలు రైతుల సమస్యలను ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. గిట్టుబాటు ధర లేక పెట్టుబడులు కూడా రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే తగిన న్యాయం చేయాలని కోరారు. జిల్లా కిషన్ మోక్ష నాయకులు చంద్ర రాజగోపాల్ , ములి. వెంగయ్య, లక్ష్మీపతి,పుల్లయ్య, అన్వర్, కృష్ణ ప్రసాద్, నారాయణస్వామి తదితరులు హాజరయ్యారు.

## బారా షహీద్ దర్గా రొట్టెల పండుగ-- 2026 బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన....

**గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠి..**



నెల్లూరు (ఇదినిజం ప్రతినిధి ):బారా షహీద్ దర్గా రొట్టెల పండుగ--2026 సందర్భంగా ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను గుంటూరు రేంజ్ ఐజి తో కలసి పరిశీలించిన జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వాజెండ్ల. ఈ సందర్భంగా దర్గా ప్రాంగణం, పరిసర ప్రాంతాలు, భక్తుల రాకపోకలు, క్యూ లైన్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి పోలీసు అధికారులు మరియు సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. రొట్టెల పండుగను ప్రశాంత వాతావరణంలో, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విజయవంతంగా నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఐజీ గారు తెలిపారు. విధుల్లో ఉన్న ప్రతి పోలీసు సిబ్బంది భక్తులతో మర్యాదపూర్వకంగా, మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. బందోబస్తు సూచనలు- మెయిన్ దర్గా క్యూ లైన్లు, ఘాట్ ఏరియా, గేట్--1, గేట్--2 వైపు నుండి వచ్చే అప్రోచ్ రోడ్లను నిరంతరం పర్యవేక్షించాలని, రోడ్లపై ఎలాంటి అడ్డంకులు లేకుండా భక్తుల రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పుష్ కార్ట్స్ లేదా ఇతర రోడ్ అబ్స్ట్రక్షన్స్ వల్ల ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. - ముఖ్యమైన ఘట్టమైన గంధ మహోత్సవం సందర్భంగా రాత్రి వేళల్లో బందోబస్తు అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దర్గా పరిసర



ప్రాంతాలు మరియు పార్కింగ్ ప్రాంతాలను 96 సీసీ కెమెరాలు, 26 డ్రోన్ కెమెరాల ద్వారా 24 గంటల పాటు కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భారీ జనసమ్మర్ధాన్ని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సెంట్రల్ క్రైమ్ స్టేషన్ అధికారులు దొంగతనాలు, నేరాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, గత సంఘటనలను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. - వాహనాల పార్కింగ్ నిర్వహణ అత్యంత కీలకమని, భక్తులు తమ వాహనాలను కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక పాస్‌లు ఉన్న వాహనాలు మినహా ఇతర వాహనాలను దర్గా లోపలికి అనుమతించరాదని స్పష్టం చేశారు.

**ట్రాఫిక్ నియంత్రణ చర్యలు:**

రొట్టెల పండుగ సందర్భంగా ట్రాఫిక్ రాకపోకలు సజావుగా జరిగేలా సమగ్ర ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని, ఇతర శాఖలతో సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును విజయవంతం చేయాలని సూచించారు.

విధుల్లో అలసత్వం, గైర్హాజరు వంటి అంశాలను తీవ్రంగా పరిగణించి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌ల ద్వారా యాంటీ సబోటేజ్ తనిఖీలు నిరంతరం కొనసాగించాలని, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ మరియు\~\= బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బందోబస్తులో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందికి అవసరమైన వసతులు, భోజన ఏర్పాట్లు మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) శ్రీమతి జుు సౌజన్య గారు, \~= అదనపు ఎస్పీ శ్రీ\~ం అప్పారావు గారు,\~\~ శ్రీమతి దీక్ష, \~ గారు, \~లు శ్రీ ఘట్టమనేని శ్రీనివాసరావు, శ్రీ చంద్రమోహన్ గారు, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## భీమ్ ఆర్మీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చెందిన కింతాడ గురుమూర్తి

సూళ్లూరుపేట (ఇది నిజం ప్రతినిధి ) తిరుపతి జిల్లా. ఒకప్పటి ఉమ్మడి నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలో 25 సంవత్సరాల క్రితం సూళ్లూరుపేట కులవాదులతో కలబడి నిలబడి పోరుచేసిన దళిత పులిగా కింతాడ గురుమూర్తి గారి పేరు మారు మ్రోగేది. మనకు రాజకీయ సపోర్ట్ లేకపోయినా.. ధన,కుల,బలం లేకపోయినా మనకు అన్యాయం చేసిన వాళ్ళు ఎంతటి వాళ్లైన సరే వాళ్ళను నిలదీయవచ్చు, అడగవచ్చు, కేసులు పెట్టొచ్చు, తిరగబడొచ్చు అవసరమైతే తిరిగి కొట్టొచ్చు అనే ఒక చైతన్యానికి మార్గంగా నిలిచిన వ్యక్తి గురుమూర్తి గారు నెల్లూరు జిల్లా సూళ్లూరుపేటలో మలిచి చెంగయ్య, పై రెడ్లు చేసిన దాడి సూళ్లూరుపేట దళితుల తిరుగుబాటుకు కారణమైయింది. అంబేద్కర్ ధర్మ పోరాట సమితి ఆధ్వర్యంలో కోట వాకాడు చిల్లకూరు నాయుడు పేట దొరవారి సత్రం నెల్లూరు నుండి తరలి వచ్చిన 1000మంది యువకుల ర్యాలీ సూళ్లూరుపేటలో ప్రకంపనాలను పుట్టిచ్చింది. దళితుల జోలికి వస్తే మీ అంతు తెలుస్తాం అనే హెచ్చరికకు ర్యాలీ వేదిక అయ్యిందిగురుమూర్తిని చంపేస్తాం ఉద్యోగం వూడకొట్టేస్తాం అనే బెదిరింపులు వచ్చిన ఇల్లు వదిలి పారిపోయింది లేదు వేరే ఊరుకు ట్రాన్సపర్ చేసుకుంది లేదు. ఇక్కడే వుంటా. ఇలాగే వుంటా. మీ ముందే వుంటా.



ఏమి చేసుకుంటారో చేసుకోండని చావుకు ఎదురెల్లినా మొనగాడు గురుమూర్తి గారు తన ఉద్యోగానికి (సూపరిండెంట్ ) కుటుంబానికి ప్రాణానికి సైతం హాని వుందని తెలిసిన వాటిని లెక్కపెట్టకుండా అంబేద్కర్ మూమెంట్ లో కొనసాగడానికే సిద్ధపడ్డారంటే అంబేద్కర్ పట్ల జాతి పట్ల గురుమూర్తి గారికి ఎంత ప్రేమ,నిబద్దత ఉందనేది అర్థం చేసుకోవచ్చు ఇంత జరుగుతున్నా భార్య అడ్డు పడింది లేదు. వచ్చిపోయే దళితులకు అన్నం వండి పెట్టడమే కానీ మీ వలన నా భర్త ఇబ్బందులు పడుతున్నారు అని వాళ్ళను అడిగింది లేదు గురుమూర్తి గారి ఇల్లే దళితులకు కార్యాలయం వసతి గృహం అయ్యింది ఇంట్లో ఆడబిడ్డలు ఉన్న వాళ్ళు అడ్డు చెప్పింది లేదు. తన కుటుంబం కంటే దళిత మూమెంట్ కే ఖర్చు పెట్టారు. అంబేద్కర్ కోరుకున్న కుల నిర్మూలన సమాజం ఆశించి మాల సామాజిక వర్గం చెందిన వ్యక్తిని అల్లుడుగా చేసుకుని ఆదర్శవంతంగా నిలిచారు దళితులపై జరిగే అన్యాయాలను ఎదురకోవడం కోసం దళిత మహాసభ, అంబేద్కర్ ధర్మ పోరాట సమితి అంబేద్కర్ సిద్ధాంత ప్రచార సమితి బహుజన సమాజ్ పార్టీ, ఎజఖ పార్టీలలో కొనసాగారు. ఇ క్రమంలో భీమ్ ఆర్మీ వంటి ఒక జాతీయ మిలిటెంట్ మూమెంట్ కు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యత వహించడం అభి నందనీయం ఇలాగే మీ సేవలు,మీ ధైర్యం మీ తపన ఆవేదన ఆవేశం భీమ్ ఆర్మీ అభివృద్ధికి బహుజన సమాజం నిర్మాణానికి, తొడ్పాడాలని కోరుకుంటున్న దళిత ప్రజలు.

### చిన్నారి ప్రాణం కాపాడిన స్థానికుల సమాచారం... సూళ్లూరుపేట పోలీసుల వేగవంతమైన చర్య... క్షేమంగా తల్లికి బిడ్డను అప్పగింత



సూళ్లూరుపేట అర్బన్ (ఇది నిజం ప్రతినిధి తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలో ఒంటరిగా ఇక్కట్లలో చిక్కుకున్న ఒక చిన్నారిని పోలీసులు అత్యంత వేగంగా స్పందించి కాపాడారు. పట్టణంలోని పోస్టాఫీస్ సమీపంలో ఒక చిన్నారి ఒంటరిగా రోడ్డుపై ఏడుస్తూ తిరుగుతుండటాన్ని గమనించిన స్థానికులు, వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే సూళ్లూరుపేట ఎస్సై అజయ్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. చిన్నారిని ఆత్మీయంగా దగ్గరకు తీసి వివరాలు ఆరా తీశారు. సదరు చిన్నారి దేగలపాలెం ప్రాంతానికి చెందిన బిహార్ వలస కూలీల బిడ్డగా పోలీసులు గుర్తించారు. ఎస్సై స్వయంగా చొరవ తీసుకుని ఆ చిన్నారిని వారి తల్లిదండ్రుల వద్దకు తీసుకెళ్లి సురక్షితంగా అప్పగించారు.

తమ బిడ్డ దొరకడంతో ఆ వలస కూలీల కుటుంబం కన్నీటి పర్యంతమై పోలీసుల వేగవంతమైన స్పందనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి చిన్నారిని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన ఎస్సై అజయ్ కుమార్ ని, సిబ్బందిని పట్టణ స్థానికులు పెద్ద ఎత్తున అభినందిస్తున్నారు.

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించండి



సీతారామపురం (ఇది నిజం ప్రతినిధి)మండలంలో నేడు (ఆదివారం) పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించబడుతోందని మండల టిడిపి కన్వీనర్ చింతల శ్రీనివాసులు శనివారం ప్రకటనలో తెలిపారు. 0 నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం తప్పనిసరన్నారు. పిల్లలకు ఇతర టీకాలు వేయించినప్పటికీ, ఈ పల్స్ పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించాలన్నారు. అయ్యవారిపల్లి ఎంపీపీ స్కూల్, పోలంగారిపల్లి ఏడబ్ల్యూ స్కూల్,దేవమ్మచెరువు ఎంపీపీ స్కూల్ ,రంగనాయుడుపల్లి ఎంపీపీ స్కూల్, బసినెనిపల్లె ఎంపీపీ స్కూల్,ఎస్ఆర్ నగర్ ఎంపీపీ స్కూల్ గుండుపల్లి ఎంపీపీ స్కూల్,మారంరెడ్డిపల్లి ఏడబ్ల్యూ స్కూల్,నెమళ్లదిన్నె ఎంపీపీ స్కూల్, చిన్నగంపల్లె ఎంపీపీ స్కూల్,పబ్బులేటిపల్లె ఎంపీపీ స్కూల్,ఎస్ ఆర్ పురం బేస్త కాలనీ, ఎస్ఆర్ పురం జెడ్పీహెచ్ఎస్,ఎస్ఆర్ పురం బస్ స్టాండ్,నారాయణంపేట ఎంపీపీ స్కూల్, .సింగారెడ్డిపల్లి ఎంపీపీ స్కూల్ పోలియో బూత్ లలో పోలియో చుక్కలు కార్యక్రమం అందుబాటులో ఉంటుందన్నారు. కావున తప్పక చిన్నారుల తల్లిదండ్రులు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకరం చుట్టాలన్నారు.

## పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలి

చేజర్ల (ఇది నిజం ప్రతినిధి కామంచి హజరత్ ) చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈ నెల 28న 29 మరియు 30 వ తేదీలలో జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమంలో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల పిల్లలకు




పోలియో చుక్కలు వేస్తారు. పి. హెచ్.సి. పరిధిలోని 0 నుండి 5 సంవత్సరాల పిల్లలు 2028 అలాగే 3 రూట్లు ఒక్క మొబైల్ మరియు చేజర్ల బస్టాండ్ నందు ట్రాన్సిస్ట్ బూత్ ఉంటుంది. కావున చేజర్ల పి. హెచ్.సి. పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతంలో చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 33 పల్స్ పోలియో కేంద్రాలు ఉండేవి. కానీ ఈ సంవత్సరశీ నుండి 15 కేంద్రాలను మాత్రమే ఏర్పాటు చేయడం జరిగింది. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించాలి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిణి డాక్టర్ శ్రీమతి మెహతాబ్ తెలియజేసారు.

# మహిళలపై అఘాయిత్యం, అమానుషం - కాకాణి పూజిత"

**గిరిజిన మహిళ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలి.**
**ఆమెను వివస్త్రను చేసి కొట్టిన టీడీపీ నాయకులను కఠినంగా శిక్షించాలి.**
**వైయస్సార్సీపీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత డిమాండ్.**

ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు. (ఇది నిజం ప్రతినిధి)నెల్లూరు వై ఎస్ ఆర్ సి పి పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన వైయస్సార్సీపీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళల మీద జరుగుతున్న దాడులు, అరాచకాలు, అత్యాచారాలపర్వం రెండేళ్లకే పరాకాష్టకు చేరుకుందని వైయస్సార్సీపీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ మహిళలను తాకాలంటే భయపడే పరిస్థితి నుంచి తాము ఏం చేసినా పోలీసులు ఏమీ చేయరనే ధైర్యంతోనే టీడీపీ నాయకులు మహిళలపై దాడులు, అత్యాచారాలకు దిగుతూ బరితెగిస్తున్నారని ధ్వజమెత్తారు. భర్త చనిపోయి పిల్లలతో ఒంటరిగా ఉంటున్న గిరిజన మహిళను టీడీపీ నాయకులు వివస్త్రను చేసి దారుణంగా కొట్టి హింసించడమే కాకుండా ఆమె కొడుకుపైనే కేసు నమోదు చేయడం చూస్తే పోలీస్ వ్యవస్థ మీద ప్రజలకు ఎలా నమ్మకం కలుగుతుందని ప్రశ్నించారు. ఈనెల 19న ఘటన జరిగితే 26వ తేదీ వరకు కేసు నమోదు చేయలేదని, పైగా ఆమె ఎక్కడుందో కూడా చెప్పకుండా రహస్యంగా చికిత్స చేయిస్తున్నారని చెప్పారు. ఆమె కొడుకు ఒక ముస్లిం యువతిని ప్రేమించడమే నేరమైందని, దానికి టీడీపీ మాజీ కౌన్సిలర్ ఇబ్రహీం కుటుంబసభ్యులు బహిరంగంగా బట్టలూడదీసి అవమానిస్తే పోలీసులు వంతపాడటం సిగ్గుచేటన్నారు. నెల్లూరు జిల్లా కావలి కచేరిమిట్ట ప్రాంతంలో జరిగిన ఈ ఘటన చూస్తే కూటమి ప్రభుత్వంలో మహిళల రక్షణపై ఆందోళనలు కలుగుతున్నాయని చెప్పారు. మరో ఘటనలో దుత్తలూరు మండలం భీమవరంలో సుజాత అనే మహిళను దారుణంగా కొట్టినా ఇంతవరకు పోలీసులు కేసు నమోదు చేయలేదని చెప్పారు. పోలీసులు పొలిటికల్ బాస్‌ల ఆదేశాలను పాటించడం మానేసి చట్టానికి లోబడి పనిచేస్తే నేరాలు అదుపులోకి వస్తాయని హితవు పలికారు. టీడీపీ రౌడీ మూకల కారణంగా రాష్ట్రంలో మహిళల పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే హోంమంత్రి అనిత మాత్రం స్పందించిన దాఖలాలు లేవని, వైయస్ జగన్ గారిని తిట్టడానికి మాత్రమే మీడియా ముందుకొచ్చి పోతుంటారని కాకాణి పూజిత ఆరోపించారు. పోలీస్ స్టేషన్‌కి వెళ్లాలంటేనే ప్రజలు భయపడే పరిస్థితి వచ్చేసిందని, వైయస్సార్సీపీ నాయకులను కలిస్తేనే తమకు న్యాయం జరుగుతుందనే ధీమాతో ప్రజలు ఉన్నారన్నారు. పోలీసుల వ్యవస్థ ఎంత దారుణంగా పనిచేస్తుందో చెప్పడానికి సాయికృష్ణ, క్రాంతికుమార్ ఘనటలే నిదర్శనం అన్నారు. హోంమంత్రి అనిత తక్షణం గిరిజిన మహిళ కుటుంబాన్ని పరామర్శించి న్యాయం చేయాలని, ఆమెను వివస్త్రను చేసి దాడి చేసిన టీడీపీ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




# రైతులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనే గొడ్డలి పార్టీ కుట్రలు ఇక సాగవు

**అమరావతి రైతుల ఆగ్రహానికి కారణం వైసీపీ ద్వంద్వ వైఖరే: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

అమరావతి, (ఇది నిజం ప్రతినిధి ) అమరావతి విషయంలో రాష్ట్ర ప్రజలను, రైతులను మోసం చేసిన వైసీపీ నాయకులు ఇప్పుడు మళ్లీ రైతుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. అమరావతి రాజధానిని ఐదేళ్ల పాటు నిర్వీర్యం చేసి, వేలాది మంది రైతుల జీవితాలతో చెలగాటమాడిన వారే ఇప్పుడు 'అమరావతి రైతు పరిరక్షణ' పేరుతో కొత్త నాటకాలు ఆడటం సిగ్గుచేటు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. అందుకే వైసీపీ నాయకులు ఎక్కడికి వెళ్లినా తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు అని అన్నారు. రాజకీయాల కోసం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ, ప్రజల సహనాన్ని పరీక్షిస్తే ప్రజల నుంచి తీవ్ర ప్రతిస్పందనే వస్తుంది. ప్రజలను రెచ్చగొట్టి ఆ తర్వాత బాధితులమని నటించడం వైసీపీకి అలవాటైపోయింది. ఆ రాజకీయాలకు కాలం చెల్లింది అని అచ్చెన్నాయుడు అన్నారు. అమరావతి రైతుల నిరసనలను అణచివేసేందుకు వైసీపీ పాలనలో ఎలాంటి దౌర్జన్యాలు జరిగాయో రాష్ట్ర ప్రజలకు ఇంకా గుర్తున్నాయని, ఇప్పుడు అదే రైతుల పేరుతో రాజకీయ పర్యటనలు చేయడం పూర్తిగా అవకాశవాద రాజకీయమని విమర్శించారు. గొడ్డలి పార్టీ నాయకుల పర్యటన సందర్భంగా శాంతిభద్రతలను కాపాడేందుకు విధుల్లో ఉన్న పోలీసులపైనే దాడి చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని మంత్రి మండిపడ్డారు.



# పటిష్ట భద్రత నిఘా కోసం నాలుగు డ్రోన్లను ఆవిష్కరించిన మంత్రి.

**రొట్టెల పండుగకు పెరుగుతున్న భక్తులు -రద్దీకి తగ్గట్టు**
**భారీ ఏర్పాట్లు.**
**లంగర్ ఖానా ప్రారంభించిన మంత్రి**
**మేయర్ సుజాత,అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,**
**జిల్లా ఎస్పీ అజితవేజెండ్ల, కమిషనర్ నందన్ తో కలిసి ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి**

నెల్లూరు, జూన్ 27: (ఇదినిజం ప్రతినిధి ):రొట్టెల పండుగ రెండో రోజు సందర్భంగా బారాషహీద్ దర్గాలో చేపట్టిన ఏర్పాట్లను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శనివారం పరిశీలించారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ నుంచి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల , మేయర్ సుజాత, మున్సిపల్ కమిషనర్ నందన్ తదితరులతో కలిసి భక్తుల భద్రత, నిఘా కోసం ఏర్పాటు చేసిన నాలుగు అత్యాధునిక డ్రోన్లను మంత్రి ప్రారంభించారు. అనంతరం లంగర్ ఖానాను ప్రారంభించి భక్తులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, రొట్టెల పండుగ తొలిరోజు దాదాపు 3 లక్షల మంది భక్తులు దర్గాను సందర్శించగా, రెండో రోజు 4 నుంచి 5 లక్షల మంది వరకు వచ్చారన్నారు , ప్రధాన ఘట్టమైన గంధమహోత్సవం ఖజరిగే ఆదివారం 6 నుంచి 7 లక్షల మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. గంధ మహోత్సవం తర్వాత రొట్టెల పండుగ ప్రధాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నాలుగు అత్యాధునిక డ్రోన్లను వినియోగంలోకి తీసుకువచ్చామని, రాత్రి వేళల్లో కూడా స్పష్టమైన దృశ్యాలను అందించే ఈ డ్రోన్ల ద్వారా ఏరియల్ సర్వైలెన్స్ నిర్వహిస్తున్నామని చెప్పారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సీసీటీవీ కెమెరాల ద్వారా దర్గా పరిసరాలు, ఘాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. భక్తులందరూ సంతృప్తి చెందేలా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రొట్టెల పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించిన తర్వాత గతంలో రూ. 20 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తుచేసిన మంత్రి, ఈసారి ప్రభుత్వం మరో రూ. 5 కోట్లు కేటాయించిందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్, వక్ఫ్ బోర్డు నిధులతో కలిపి రూ. 10 కోట్ల వ్యయంతో భారీ ప్రార్థనా మందిరం నిర్మిస్తున్నామని, వచ్చే రొట్టెల పండుగ నాటికి అది అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అలాగే కసుమూరు దర్గా సహా ఇతర ఆధ్యాత్మిక కేంద్రాలను అనుసంధానిస్తూ ప్రత్యేక టూరిజం సర్క్యూట్ ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా జరుగుతున్న రొట్టెల పండుగలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఏర్పాట్లు చేశామని తెలిపారు. చైన్ స్నాచింగ్, పిక్‌పాకెటింగ్, మిస్సింగ్ కేసులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు. 12 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలకు =ఖీ×ణ సమాచార ట్యాగ్‌లు అందజేస్తున్నామని, వాటిలో తల్లిదండ్రుల వివరాలు నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ సాంకేతికత ద్వారా శనివారం మధ్యాహ్నం వరకు తప్పిపోయిన సుమారు 45 మంది పిల్లలను గుర్తించి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించినట్లు వెల్లడించారు. దర్గా పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, త్రాగునీరు, అన్నదానం, వైద్య సేవలు సహా అన్ని వసతులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.






# తెలుగుదేశం కుఅనుకూలంగా వ్యవహరిస్తున్న...

**నెల్లూరు మునిసిపల్ కమిషనర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలి...**
**YCP జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి**
**DRO కు మెమోరాండం అందజేసిన..**
**ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి..**

నెల్లూరు (ఇదినిజం ప్రతినిధి ):నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇటీవల మునిసిపల్ కమిషనర్ మరియు మంత్రి నారాయణ గార్లు ..దీూా లతో సమావేశం నిర్వహించడం, అలాగే..తెలుగుదేశం పార్టీ దీూా ల టెలికాన్ఫరెన్స్ లో కమిషనర్ గారు పాల్గొని ఐ టిడిపి యాప్ వినియోగించుకొవాలని తెలుగుదేశం పార్టీ బి ఎల్ ఏ లకు సూచించడం.. తెలుగుదేశం బి ఎల్ ఏ లకు మాత్రమే కమిషనర్ గారు టెలికాన్ఫెరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ ప్రాసెస్ లో అఅజశీశ్రీజవ అయి త్వరగా పూర్తి చేయాలని టిడిపి బి ఎల్ ఏ లకు దిశా నిర్దేశం చేయడం .ఇవి రాజ్యాంగ విరుద్ధమని మునిసిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ`జూ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైసిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఐ=ూ ని కలిసి మెమోరాండం అందజేశారు. రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహారిస్తున్న.. మునిసిపల్ కమిషనర్ పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు.



నెల్లూరు నగర నియోజకవర్గంలో ూ×= ప్రక్రియలో ..జు=ూ మున్సిపల్ కమిషనర్ తెలుగుదేశం పార్టీ ఏజెంట్ లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.తెలుగుదేశం పార్టీ.. ప్రజలు నమ్మకాన్ని కోల్పోయి.. రాజ్యాంగ వ్యవస్థలను.. స్వప్రయోజనాలకు వినియోగించుకోవాలని చూస్తుండడం దుర్మార్గమన్నారు. ఇప్పటికే ఆపార్టీ పూర్తిగా ప్రజాధరణను కోల్పోయిందన్నారు.ూ×= ప్రక్రియను పూర్తిగా రాజకీయంగా.. వినియోగించుకుంటూ.. వారికి సంబంధించిన ఓట్లను మాత్రమే.. ఉంచుకొని మిగిలిన ఓట్లను తొలగించే ప్రక్రియను తెలుగుదేశం పార్టీ చేపడుతున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీని ప్రజలు ఛీ కొడుతున్న... ఎలా అయినా మళ్లీ అధికారంలోకి రావాలని కుయుక్తులు పన్నుతూ ఎస్ఐఆర్ ద్వారా రాజకీయ లబ్ధి పొందేందుకు చూస్తున్నారని అన్నారు. నెల్లూరులో మున్సిపల్ కమిషనర్ తెలుగుదేశం పార్టీ ఏజెంట్ లా మారిపోయి ఆ పార్టీకి సంబంధించిన బిఎల్ఎ లకు.. సూచనలు సలహాలిస్తూ.. ూ×= ప్రక్రియను పూర్తిగా భ్రష్టుపట్టిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల కమిషనర్ బిఎల్ఓ లను సమావేశపరిచి ఆ సమావేశానికి మంత్రిని ఆహ్వానించడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం అన్నారు. అలాగే నిన్నటి రోజున తెలుగుదేశం పార్టీ బి ఎల్ ఏ ల టెలికాన్ఫరెన్స్.. కమిషనర్ జాయిన్ అయ్యి.. తెలుగుదేశం పార్టీ బిఎల్ఏలకు ఐ టీడీపీ యాప్ ను ఉపయోగించుకొని.. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను చేపట్టాలని సూచించడం.. సిగ్గుచేటు అన్నారు. కమిషనర్ రాజ్యాంగ విలువలు మరిచి పూర్తిగా తెలుగుదేశం పార్టీకి.. ఏజెంట్ గా వ్యవహరించడం.. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు. దీనిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే చీఫ్ ఎలక్ట్రోలర్ ఆఫీసర్ కు ఫిర్యాదు చేసి కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ గారు కమిషనర్ కు షోకాస్ నోటీస్ జారీ చేసి.. మిన్న కుండిపోయారని ఇది సరైన పద్ధతి కాదన్నారు.. రాజ్యాంగానికి మచ్చ తెచ్చేలా వ్యవహరిస్తున్న కమిషనర్ ను పూర్తిగా ఎన్నికల విధుల నుంచి బర్తరఫ్ చేయాలని.. చంద్రశేఖర్ రెడ్డి గారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# వైసిపి బలోపేతం దిశగా నియోజకవర్గ ఇన్చార్జ్ మేకపాటి తో చింతం రెడ్డి భేటీ

సీతారామపురం (ఇది నిజం ప్రతినిధి)సీతారామపురం మండలంలో వైసిపి పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, ప్రజా సమస్యలు, రాబోయే రాజకీయ కార్యాచరణపై శనివారం ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డితో బెంగళూరులోని ఆయన నివాసంలో సీతారామపురం మండల వైసీపీ కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, యువ నాయకుడు చింతం రెడ్డి లోకేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ బసిరెడ్డి కృష్ణారెడ్డి లు విస్తృతంగా చర్చించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం, ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణ, పార్టీ కేడర్ సమన్వయం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించి, గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ యంత్రాంగం మరింత సమర్థవంతంగా పనిచేసేలా తీసుకోవాల్సిన చర్యలపై విలువైన సూచనలు చేశారు. సీతారామపురం మండలంలో చింతం రెడ్డి సుబ్బారెడ్డి నాయకత్వంలో పార్టీ కార్యక్రమాలు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని, గత ఎన్నికల నిర్వహణతో పాటు ఓటరు నమోదు కార్యక్రమాల్లోనూ, ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలోనూ సీతారామపురం మండలం ముందంజలో ఉందని అభినందించారన్నారు. యువ నాయకుడు చింతం రెడ్డి లోకేష్ రెడ్డి పార్టీ అభివృద్ధికి చూపుతున్న చొరవను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, నాయకులు, కార్యకర్తలు, యువత సమష్టి కృషి, సమన్వయంతో ముందుకు సాగితే పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతమై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పొందుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.



# కూటమి ప్రభుత్వంలో పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి...

37వ విడతలో 62 మంది లబ్ధిదారులకు రూ. 30.79 లక్షల జవీ=ఖీ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి.

కావలి; జూన్ 27: (ఇదినిజం ప్రతినిధి ):కావలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) 37వ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కూటమి నేతలతో కలిసి 62 మంది లబ్ధిదారులకు రూ. 30,79,440 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులు,మార్గదర్శకత్వంలో పేద ప్రజలకు అండగా నిలిచే సంక్షేమ పాలన కొనసాగుతోందన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధంలేకుండా,అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి పేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గత రెండేళ్లలో కావలి నియోజకవర్గంలో 1,314 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 10,39,76,595 ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కావలి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి, ఇంత పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యేఅన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, ఆ దిశగా మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో ప్రభుత్వం అండగా ఉంటుందని, కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి తాను అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే, ప్రజల అభివృద్ధి, సంక్షేమమే తన లక్ష్యమని, ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన కావలి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా నిరంతరం సేవలుఅందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులుఆనందంవ్యక్తంచేస్తూ,తమ వైద్య ఖర్చులకు అండగా నిలిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి,ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కిహృదయపూర్వక కృతజ్ఞతలుతెలిపారు.



# దైవ దర్శనానికి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.....

మర్రిపాడు. (ఇదినిజం ప్రతినిధి ):మర్రిపాడు మండలం చుంచులూరు సమీపంలో 565జాతీయ రహదారి పై శనివారం కారు రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందారు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం అనంతపురానికి చెందిన పసుపుల కరుణ సాయి పసుపుల హరినాథ్ రఘునాథ్ మరియు నిఖిత్ అను వారు రొట్టెల పండగ చూడటానికి అనంతపురం నుంచి కారులో బయలుదేరి మార్గమధ్యలో పెంచలకోనకు వెళ్లి అక్కడ స్వామివారిని దర్శనం చేసుకొని అక్కడ నుంచి రొట్టెల పండగ వెళ్లాలని బయలుదేరి 27వ తేది సుమారు ఒంటి గంట సమయంలో చుంచులూరు సమీపంలో 565 జాతీయ రహదారి పై ఎదురుగా వస్తున్న వాహనము తప్పించబోయి రోడ్డు పక్కన ఉన్నరైలింగ్ గుద్దుకోనగా ముందు షీటు లో కూర్చున్న పసుపుల కరుణ సాయి బలమైన గాయం తగిలి మరణించినట్లు తెలిపారు మరియు హరినాథ్ కుడి చేయి ఫ్యాక్చర్ అయినట్లు మిగతావారు ఇద్దరికీ ఎలాంటి గాయాలు లేనట్లు రిపోర్ట్ రాగ మర్రిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేసారు.



## ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించండి..

**మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్**



ఆత్మకూరు (ఇదినిజం ప్రతినిధి ):పోలియో నిర్మూలన చర్యలలో భాగంగా రేపు అనగా 28వ తేదీ ఆదివారం ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 24 చోట్ల పోలియో చుక్కలు వేసే కేంద్రాలను ఏర్పాటు చేశామని ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ తెలిపారు.. మున్సిపాలిటీ పరిధిలో పోలియో చుక్కల అవసరమైన 3096 మంది చిన్నారులకు గుర్తించామని ఉదయం 6 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలియో చుక్కలు వేసే ప్రక్రియ జరుగుతుందని పట్టణంలో ఏర్పాటు చేసిన 24 కేంద్రాలతో పాటు ఒక మొబైల్ వాహనం, మున్సిపల్ బస్ స్టాండ్, ఆర్టీసీ డిపో, నెల్లూరుపాలెం సెంటర్ ప్రాంతాల్లో ప్రత్యేక ట్రాన్సిట్ మొత్తం 28 బూత్‌లను ఏర్పాటు చేసి ఐదేళ్ల (0-5) లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. అలాగే సచివాలయ సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బందికి రేపు పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొనేందుకు సూచనలు చేశారు.

## తారు ధర రెట్టింపు : రోడ్డు పనులకు బ్రేక్!



కలువాయి, జూన్ 27( ఇది నిజం ప్రతినిధి ):పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో తారు ధరలు రెట్టింపు కావడంతో కలువాయి-తెలుగురాయపురం ఆర్అండ్బి రోడ్డు పనులకు బ్రేక్ పడింది. దీంతో రోడ్డు నిర్మాణం మరింత ఆలస్యం కానుంది. పనులకు టెండర్లు జరిగే నాటికి మెట్రిక్ టన్ను తారు ధర రూ.40 వేలు ఉండగా యుద్ధం మొదలైన తర్వాత రూ.90 వేలకు పెరిగి ప్రస్తుతం రూ.80 వేలు ఉంది. దీంతో పాత ధరలకు గిట్టుబాటు కావని కాంట్రాక్టర్ పనులు నిలిపివేసినట్లు తెలిసింది. కలువాయి-తెలుగురాయపురం ఆర్అండ్బి రోడ్డు దారుణంగా దెబ్బతింది. దీనిపై ఇనుక లారీలు తిరగడంతో రోడ్డు నామరూపాల్లేకుండాతారు ధర రెట్టింపు : రోడ్డు పనులకు బ్రేక్!

## గ్రావెల్ అక్రమ రవాణా...



కలువాయి. జూన్ 27( ఇది నిజం ప్రతినిధి ):వెంకటరెడ్డిపల్లి,కుల్లూరు నేషనల్ హైవే పక్కన భూములు ధరలు ఆకాశాన్ని అందడంతో ఒక్కసారిగా కూటమి నాయకుల కనుసన్నల్లో గ్రావెల్ అక్ర మంగా రవాణా చేసి హైవే పక్కన గల స్థలా లకు రాత్రి పగలు తేడా లేకుండా వెంకటరెడ్డిప ల్లి వద్ద ఉన్న రిజర్వ్ ఫారెస్టు నుంచి కుల్లూరు పెయ్యాల తిప్ప ప్రభుత్వ భూముల నుంచి వం దల ట్రాక్టర్లతో అక్రమంగా గ్రావెల్ రవాణా చేసి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. అధి కారులకు మామూళ్లు అందడంతో ఏ ఒక్కరూ అటువైపు కన్నెత్తి చూడడం లేదు.

## యోగాంధ్ర స్పూర్తితో “నిత్య యోగా శిక్షణా కేంద్రం” ప్రారంభం.

**యోగ శిక్షణ తో ఆరోగ్యం పొందగలరు.**
**యోగాచార్య గంధవళ్ళ బాలసుబ్రమణ్యం.**

ఒంగోలు, ఇదినిజం ప్రతినిధి భారత ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోదీ పిలుపుతో గత 12 సం.లుగా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని, మన రాష్ట్రములో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషితో యోగాంధ్రా పేరుతో యోగా సాధన చేస్తున్నామని అదే స్పూర్తితో మన ఒంగోలు నగరంలో కేశవస్వామి పేట శ్రీ ప్రసన్నచెన్నకేశవ స్వామి దేవస్థాన ప్రాంగణములో ఉదయం 5:30 గం. నుండి 7 గం. వరకు పతంజలి యోగా పీఠ్ ఆధ్వర్యంలో నిత్య యోగా శిక్షణా కేంద్రం ప్రారంభించినట్లు యోగా గురువు గంధవళ్ళ బాలసుబ్రమణ్యం తెలిపారు. జూన్ 27వ తేదీన నిత్య యోగా శిక్షణా కేంద్రం ప్రారంభించి వారు మాట్లాడుచూ యోగాంధ్రతో యోగ భారత్ తద్వారా ఆరోగ్య భారత్ సాధనే ధ్యేయంగా సాగుచున్నామని తెలిపారు. జిల్లా విద్యా శాఖ అధికారి వి వి రేణుక సైతం ప్రభుత్వ, ప్రైవేటు అన్ని విద్యాసంస్థలలో ప్రతి గురువారం యోగ తరగతులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారని కావున పాఠశాలల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సేవకులు తమ ప్రాంతములలో యోగ శిక్షణ కేంద్రాల నిర్వహణకు జిల్లా పతంజలి యోగ పీఠ్ అధ్యక్ష కార్యదర్శులను 9490163312, 9885125053, 9963662100, 7780680121 నంబర్లో సంప్రదించాలని కోరారు. నిత్య యోగా సాధనతో థైరాయిడ్ బీపీ షుగర్ ఊబకాయం, కీళ్ళనొప్పులు, వ్యాధులు సంబంధిత అనుబంధ బాధలు తగ్గుతాయని వివరించారు.కేశవస్వామి యోగా శిక్షణా కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో యోగాచార్య గంధవళ్ళ బాలసుబ్రమణ్యం, వేమూరి చక్రధర పెరుమాళ్ళు, తెనాలి రాఘవ, దేసు కృష్ణ, రాధారమణి, ధనిశెట్టి రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.




## మతిస్థిమితం కోల్పోయిన మహిళల దయనీయ జీవితం.

**పట్టించుకోని అధికారులు.**

పాడేరు,అల్లూరి జిల్లా, ఇదినిజం ప్రతినిధి, .సమాజంలో మానవత్వం రోజురోజుకూ కనుమరుగవుతోందనే మాటలకు పాడేరు ప్రధాన కేంద్రంలో కనిపిస్తున్న కొన్ని దృశ్యాలు అద్దం పడుతున్నాయి. మతిస్థిమితం కోల్పోయి రోడ్లపై ఆశ్రయం లేక తిరుగుతున్న మహిళలకు కొందరు ఆహారం, దుస్తులు అందిస్తూ మానవత్వాన్ని చాటుతుంటే, మరికొందరు మాత్రం వారికి కాస్త అన్నం పెట్టి వెట్టిచాకిరీ పనులు చేయించుకోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇది మానవత్వాన్ని అవమానించే చర్య అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ఇలాంటి నిరాశ్రయులు, మతిస్థిమితం కోల్పోయిన మహిళలు, యువతులు అనేక మంది ఎండా, వానా, చలినా రోడ్లపైనే జీవనం సాగిస్తున్నారు. వీరిలో కొందరు పూర్తిగా మతిస్థిమితం కోల్పోలేదని, సరైన సమయంలో వైద్యం అందిస్తే సాధారణ జీవితంలోకి తిరిగి వచ్చే అవకాశం ఉందని ప్రజలు చెబుతున్నారు. గతంలో పాడేరులోని వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది ఇలాంటి మహిళలను గుర్తించి వైద్య సేవలు అందించిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేస్తున్నారు. ప్రస్తుతం కూడా అలాంటి వారిని గుర్తించి వెంటనే రక్షణ కల్పించాలని కోరుతున్నారు.మరోవైపు మహిళలపై నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో రోడ్లపై రక్షణ లేకుండా తిరుగుతున్న ఈ మహిళల భద్రతపై కూడా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. వీరిపై ఎలాంటి దారుణాలు జరిగినా బాధ్యత ఎవరిదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు, మహిళా సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పోలీసులు, వన్ స్టాప్ సెంటర్ సమన్వయంతో వెంటనే స్పందించి వీరికి వైద్యం, ఆశ్రయం, రక్షణ కల్పించి కుటుంబ సభ్యులకు అప్పగించే చర్యలు చేపట్టాలని ప్రజలు బలంగా డిమాండ్ చేస్తున్నారు. సమాజం కూడా వీరిని జాలితో ఆదుకోవాలి గానీ, వారి నిస్సహాయతను ఆసరాగా చేసుకుని వెట్టిచాకిరీ చేయించడం వంటి అమానుష చర్యలకు పాల్పడకూడదని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.



## సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట సంజీవిని.

నెల్లూరు, ఇదినిజం ప్రతినిధి, .పేదల కష్టాలకు అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నిజమైన సంజీవనిగా మారిందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 56 మంది లబ్ధిదారులకు రూ.50,34,141 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత రెండేళ్లలోనే సిటీ నియోజకవర్గంలో 489 మంది పేదలకు రూ.4,55,33,833 ఆర్థిక సాయం అందించి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో ఉన్నప్పటికీ పేదల సంక్షేమంలో ఎక్కడా రాజీ పడలేదని స్పష్టం చేశారు.పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం ఉచితంగా అందించాలనే లక్ష్యంతో నారాయణ మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ‘నారాయణ నేత్రజ్యోతి’, ‘దంత సురక్ష’ కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. కేవలం నాలుగు నెలల్లోనే 10 వేల మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి, 6 వేల మందికి ఉచిత కంటి అద్దాలు, 5 వేల మందికి దంత పరీక్షలు చేసినట్లు వెల్లడించారు.అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వం, నెల్లూరును ఆధునిక నగరంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉందని మంత్రి చెప్పారు. డిసెంబర్ నాటికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేస్తామని, చండీగఢ్ తరహాలో నెల్లూరును గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు.ప్రభుత్వ హైస్కూల్లను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు విమర్శలు చేస్తున్నారని, సద్విమర్శలను స్వాగతిస్తామని, కానీ ప్రతి అంశాన్ని రాజకీయంగా మార్చి లబ్ధి పొందాలనే ప్రయత్నాలు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. వైసీపీ నాయకులు తమ తీరు మార్చుకోకపోతే ప్రజల ఛీత్కారాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, టీడీపీ నగర అధ్యక్షుడు మామిడాల మధు, కార్పొరేటర్లు కర్తం ప్రతాప్ రెడ్డి, పొట్లూరి రామకృష్ణ, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ భోదానాందా ఆశ్రమం ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం.

నందిగామ (మశీ),అంబారుపేట గ్రామం,ఇదినిజం ప్రతినిధి శ్రీ భోదానాందా ఆశ్రమం ఆధ్వర్యంలో పేదలకు ఉచిత అన్నదానం చేశారుఅలాగే ప్రభుత్వ గవర్నమెంట్ హాస్పిటల్ లోని రోగులకు ఆశ్రమం సేవకులు అన్నదానశీ చేశారు ప్రతి చోట ఆకలితో ఉన్నవారికి ఈ ఆశ్రమం సేవకులు నిత్యం అన్నదామశీ చేస్తూ వారి ఆకలి తీరుస్తున్నారు ఈ కార్యక్రమంలో ఆశ్రమం సేవకులురమేష్, బుజ్జి వల్లభాపురం నాగరాజు, వెంకట సాయి సుహాస్ తదితరులు పాల్గొన్నారు.




## అనాధ దివ్యాంగురాలు మహిళకు అంతిమ సంస్కారాలు...

**ఆపద్భాందవ సేవా ట్రస్ట్.**



కావలి (ఇదినిజం ప్రతినిధి ):కావలి చెరువు సమీపంలో పెంకులఫ్యాక్టరీ వద్ద ఆపద్భాందవ సేవా ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదన రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మధు వృద్ధాశ్రమంలో గత నాలుగు నెలలుగా ఎవరూ లేని అనాధ దివ్యాంగురాలు పొట్లూరు వెంకటరమణమ్మ కు ఆశ్రయం కల్పించారు.మధు వృద్ధాశ్రమం నిర్వాహకులు దామ మధుసూదన రావు మాట్లాడుతూ ఆమహిళ శుక్రవారం తెల్లవారుఝామున 5 గంటలకు కాలం చేశారు.దూరపు బంధువు ఆంజనేయులు ఆమె పరిస్థితి చూడలేక మా ఆశ్రమం లో వదలి వెళ్లారు అని,ఆమెకు మాటలు రావు, కాళ్ళు, చేతులు వంకర్లు తిరిగి పనిచేయవు అని,ప్రతిరోజూ మా కేర్ టేకర్ విజయలక్ష్మి మహిళకు మలమూత్రాలు శుభ్రపరచి, డైపర్స్ మార్చి, ఆహారం నోటిలో పెట్టేవారము అని, ఉన్నట్లుండి కాలం చేయడం చాలా భాధ కలిగించినదని తెలిపారు.విషయం తెలిసిన వెంటనే అభయం సేవాసంస్థ ఇలింద్ర వెంకటేశ్వర్లు కు సంప్రదించగా, అంతిమ యాత్ర రథం పంపడం జరిగింది.ఈకార్యక్రమంలో మధు వృద్ధాశ్రమం నిర్వాహకులు దామ మధుసూదన రావు, ఇలింద్ర వెంకటేశ్వర్లు అంతిమ దహన సంస్కారం చేయగా, శ్రీను, మహేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ సాధన ప్రతి ఒక్కరు బాధ్యత..... ప్రజా వైద్యులు డా. గోపినాథ్.



మర్రిపాడు.(ప్రభాకర్ మేకల //ఇదినిజం బ్యూరో ఇంచార్జ్ ):పోలియో రహిత సమాజ సాధన కోసం మండలంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని ప్రజా వైద్యులు, మండల మెడికల్ ఆఫీసర్ డా. గోపినాథ్. సూచించారు. మండల పరిధిలోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన 27 బూతుల్లో పుట్టిన శిశువు నుండి ఐదేళ్ల లోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి జూన్ 28, 2026 (ఆదివారం) నేడు సమీపంలోని కేంద్రంలో పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించి ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు మరియు బస్టాఫ్‌లలో అందుబాటులో ఉంటాయని పిల్లలకు గతంలో సాధారణ వ్యాక్సిన్లు అన్నీ పూర్తయినప్పటికీ, ఈ ప్రత్యేక డ్రైవ్‌లో రెండు చుక్కలు వేయించడం ద్వారా అదనపు రక్షణ లభిస్తుందని మర్రిపాడు ప్రజా వైద్యులు, మండల మెడికల్ ఆఫీసర్ డా. గోపినాథ్. తెలియజేసారు.

## మర్రిపాడులో విద్యార్థులకు యూనిఫాం, బ్యాగుల పంపిణీ

మర్రిపాడు ఇదినిజం ప్రతినిధి మండల కేంద్రమైన మర్రిపాడులోని బాలుపల్లి ప్రాథమిక జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం సర్వేపల్లి



రాధాకృష్ణన్ విద్యా మిత్ర పథకం కింద విద్యార్థులకు బ్యాగులు, యూనిఫాంలను పంపిణీ చేశారు.

విద్యా కమిటీ చైర్మన్ రాటకొండ వెంకటసుబ్బయ్య, ప్రధానోపాధ్యాయులు బసవరాజు శ్రీనివాసులు సంయుక్తంగా విద్యార్థినీ విద్యార్థులకు వీటిని అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం అందిస్తున్న ఈ కిట్లను సక్రమంగా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెళ్లైన 40 రోజులకే నవ వధువు ఆత్మహత్య.



విశాఖపట్నం, (ఇదినిజం ప్రతినిధి): ;.విశాఖ నగరంలోని పీఎంపాలెం ఆర్చెచ్ కాలనీలో విషాదం చోటుచేసుకుంది. వివాహమైన కేవలం 40 రోజులకే నవవధువు యాండ్రాపు కృష్ణవేణి (25) అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. మే 13న యాండ్రాపు మురళీతో ఆమె వివాహం జరిగింది. గత 20 రోజులుగా దంపతులు పీఎంపాలెంలో అద్దె ఇంట్లో నివాసముంటున్నారు. బుధవారం విధులకు వెళ్లిన మురళీ రాత్రి ఇంటికి చేరుకోగా, కృష్ణవేణి ఫ్యాన్కు ఉరేసుకుని కనిపించింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నిజాయతీ చాటుకున్న 108 సిబ్బంది.

చౌడేపల్లి మండలం, (ఇదినిజం ప్రతినిధి):.చౌడేపల్లి మండలం చారల గ్రామం ప్రభుత్వ ఉన్నతి పాఠశాల వద్ద గుర్తుతెలియని వ్యక్తి ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిపోయి ఉంటే అక్కడ ఉన్నటువంటి స్థానికులు 108 కి కాల్ చేయగా 15 నిమిషం లో ఒశీఎఖశ్రీఖ అంబులెన్స్ ఎక్కడికి చేరుకొని అత్యవస చికిత్స కోసం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



క్షతగాత్రుడి వధ 12 వేల రూపాయలు ఉండగా ఆ ధనమును పేషెంట్ యొక్క అటెండర్ కి అందించి ఒశీఎఖశ్రీఖ 108 సిబ్బంది నిజాయతీ చాటుకున్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి పై అనుచితమైన వ్యాఖ్యలు చేయడం కిరణ్ రాయల్ కి తగదు.

**కళ్యాణ్ భరత్.**



చౌడేపల్లి మండలం,(ఇదినిజం ప్రతినిధి):మాజీ ముఖ్యమంత్రి , వై యస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై యస్ జగన్మోహన్ రెడ్డి ని జనసేన పార్టీ నుండి సస్పెండ్ అయిన కిరణ్ రాయల్ అనే వ్యక్తి అనుచితమైన పదజాలంతో మాట్లాడటం తగదు అని (వై యస్సా ర్సీ పి )రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ అన్నారు,కిరణ్ రాయల్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగంగా క్షమాపన చెప్పాలి అని డిమాండ్ చేశారు,నోటికి వాచినట్టు మాట్లాడటం మగతనం కాదు అని గత( వై యస్ ఆర్సీ పీ )ప్రభుత్వం లో అభివృద్ధి ఆంటే ఇలా ఉంటుందిఅని జగన్మోహన్ రెడ్డి ,పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అన్న చేసిన అభివృద్ధి గురించి కొనియాడారు , తిరుమల వెంకటేశ్వరస్వామి లడ్డు,ప్రసాదాలు అమ్ముకునే చరిత్ర కిరణ్ ది అని ఇతనికి మా పార్టీ నాయకుల గురించి మాట్లాడే అర్హత లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు, మాట్లాడే విధానం, ప్రవర్తన మార్చుకోక పోతే రబోయేరోజులలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

## ఈ ఫోటో చూసి ఇదేదో పాటుపడ్డ బంగ్లా అనుకుంటె పొరపాటు..

**మైదుకూరు పోలీస్ స్టేషన్..**




కడప జిల్లా, మైదుకూరు, (ఇదినిజం ప్రతినిధి):అందరి సమస్యలు తీర్చే పోలీస్ స్టేషన్ భవనమే పోలీసులకు సమస్యగా మారిన వైనం..మైదుకూరు పోలీస్ స్టేషన్ పెచ్చులు ఊడి కడ్డీలు బయటకు వచ్చి శిథిలావస్థకు చేరింది..

కొద్ది నెలలు క్రితం పెచ్చులు ఊడి తలపై పడి ఒక కానిస్టేబుల్ తల పగిలి దాదాపుగా ఏడు కుట్లు పడ్డాయి..పెచ్చులు ఊడకుండా పోట్లు పెట్టి అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీసులు..ఏ క్షణం ఏమవుతుందో అన్న అభద్రత తో అత్యవసర సేవలను కొనసాగిస్తున్న సిబ్బంది..మైదుకూరు నియోజకవర్గం లో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ వందల కోట్ల రూపాయల అభివృద్ధి చేస్తున్నారు..పోలీసు ఉన్నతాధికారులు ఎమ్మెల్యే మైదుకూరు పోలీస్ స్టేషన్ దుస్థితిని గమనించి త్వరితగతిన నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు అయ్యే విధంగా కృషి చేయాలని కోరుతున్న ప్రజానీకం, సిబ్బంది.

# మంత్రి నారాయణ చేతుల మీదుగా అత్యాధునిక డ్రోన్ల ప్రారంభం.

### రొట్టెల పండుగకు 'హైటెక్' భద్రత..!
### గంధ మహోత్సవానికి 7 లక్షల మంది రాక అంచనా.

నెల్లూరు, (ఇదినిజం ప్రతినిధి): ;.బారాషహీద్ దర్గాలో జరుగుతున్న రొట్టెల పండుగకు రోజురోజుకూ భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేసింది. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శనివారం దర్గా వద్ద ఏర్పాట్లను పరిశీలించి, భక్తుల భద్రత కోసం ఏర్పాటు చేసిన నాలుగు అత్యాధునిక డ్రోన్లను ఆవిష్కరించారు. అనంతరం లంగర్‌ఖానాను ప్రారంభించి భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు. మంత్రి నారాయణతో పాటు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, మేయర్ సుజాత, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జిల్లా ఎస్పీ అజిత




వేజెండ్ల, మున్సిపల్ కమిషనర్ నందన్ తదితరులు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పరిస్థితిని సమీక్షించి భద్రతా చర్యలను పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ తొలి రోజు సుమారు 3 లక్షల మంది, రెండో రోజు 4 నుంచి 5 లక్షల మంది భక్తులు దర్గాను సందర్శించారని, ఆదివారం జరిగే గంధ మహోత్సవానికి 6 నుంచి 7 లక్షల మంది వచ్చే అవకాశం ఉందన్నారు. రాత్రివేళల్లోనూ స్పష్టమైన దృశ్యాలు అందించే డ్రోన్లు, సీసీటీవీ నిఘాతో దర్గా పరిసరాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. రొట్టెల పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించిన తర్వాత ఇప్పటికే రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, ఈసారి మరో రూ.5 కోట్ల ప్రభుత్వ నిధులతో పాటు ఇతర నిధులు కలిపి రూ.10 కోట్ల వ్యయంతో భారీ ప్రార్థనా మందిరం నిర్మిస్తున్నామని చెప్పారు. వచ్చే ఏడాది రొట్టెల పండుగ నాటికి అది అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు. కసుమూరు దర్గా సహా ఆధ్యాత్మిక క్షేత్రాలను అనుసంధానిస్తూ ప్రత్యేక టూరిజం సర్క్యూట్ ఏర్పాటును కూడా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. 12--14 ఏళ్లలోపు పిల్లలకు ఆర్ ఎఫ్ ఐ డిట్యాగ్‌లు అందజేస్తుండగా, వాటి సహాయంతో శనివారం మధ్యాహ్నం వరకు తప్పిపోయిన 45 మంది పిల్లలను గుర్తించి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించామని వెల్లడించారు. పారిశుధ్యం, తాగునీరు, అన్నదానం, వైద్య సేవలు సహా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొంటూ, భక్తులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. రొట్టెల పండుగ ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్పష్టం చేశారు.

## శ్రీకాకుళం జిల్లా పలాస లో 2026 జూలై 10,11 న జరిగే పీడీఎస్యూ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ కణేకల్ మండలం రామ్ నగర్ నందు పీడీఎస్యూ కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.



శ్రీకాకుళం జిల్లా, పలాస, (ఇదినిజం ప్రతినిధి)::ఈ సందర్భంగా పీడీఎస్యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ. నక్సల్బరి, శ్రీకాకుళం, తెలంగాణ గోదావరిలోయ పోరాటాలు నడుస్తున్న కాలంలో లాటిన్ అమెరికా విప్లవ వెల్లువలు తెలుగు నేలను తాకాయి 1960బి1970 మధ్యకాలంలో పిడెల్ కాస్ట్రో, చేగువేరాల విరోచిత వీర గాధలు దేశవ్యాప్తంగా విద్యార్థులను ఉత్తేజశీ చేశాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో అనుభౌతిక శాస్త్రం గోల్డ్ మెడలిస్ట్ కామ్రేడ్ "జార్జిరెడ్డి " నాయకత్వన ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం 1972లో ప్రారంభమైంది. 1974లో పీడీఎస్యూ గా ఏర్పడింది. ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు కామ్రేడ్ "జార్జిరెడ్డి " ని హత్య చేశారు. తదానంతరం కామ్రేడ్ జంపాల జార్జి వారసత్వాన్ని అందుకొని పీడీఎస్యూ ఉద్యమాన్ని నిర్మించాడు. ఈ ఉద్యమంలో కామ్రేడ్ జంపాల, కోలా శంకర్, సాంబయ్య, స్నేహలత, రంగవల్లి వంటి విద్యార్థి రత్నాలు అమరత్వం పొందారు. ప్రారంభంలోనే అనన్య త్యాగాలతో నవ సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వామ్యం ద్వారా విద్యార్థుల సమస్యలు పరిష్కారం అవుతాయని విద్యార్థి ఉద్యమాలను అటువైపుగా నిర్మించాలనే లక్ష్యంతో గత 52 సంవత్సరాలుగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా నవ సమాజ స్థాపన కోసం, శాస్త్రీయ విద్య లక్ష్యంగా అనేక పోరాటాలలో పీడీఎస్యు నిర్వహిస్తుంది.ఏ నేపథ్యంలో అంతర్జాతీయంగా, జాతీయంగా, అదే విధంగా రాష్ట్రంలో ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పట్ల అధ్యయనం చేసి మరింత ఉత్తేజంతో ప్రగతి శీల ఉద్యమాలను నిర్మించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం.ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఆనాడు యువగళశీ పాదయాత్రలో మేము అధికారంలోకి వచ్చిన వెంటనే పేద, బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 ను రద్దు చేస్తామని నారు లోకేష్ హామీ ఇచ్చారు. నేటికీ హామీ అమలు కాలేదు జీవో నెంబర్ 84,117,118 సవరణ చేశారు తప్ప రద్దు చేయలేదు. మెగా డీఎస్సీ పేరుతో 16,347 పోస్టులు మాత్రమే భర్తీ చేశారు. రాష్ట్రంలో నేడు అనేక పాఠశాలలో ఏకో ఉపాధ్యాయ పాఠశాలలుగా కొనసాగుతూ ఉన్నాయి అనేక జిల్లాలలో డీఈవో వంటి క్రియాశీలక పోస్టులు ఇన్చార్జిల పాలనలో కొనసాగుతున్నాయి పాఠశాల విద్యను ప్రక్షాళన చేసి పాఠశాల విద్యాభివృద్ధికి అధిక నీటిని కేటాయించాలి రేషన్ లైజేషన్ పేరుతో ఆశ్రమ పాఠశాలలో విలీనానికి పూనుకుంటున్నారు తక్షణమే ఆశ్రమ పాఠశాల విలీనాన్ని ఆపి యధావిధిగా కొనసాగించాలి ఎటువంటి షరతులు లేకుండా ప్రతి విద్యార్థికి తల్లికి వందన పథకం కింద 15 వేల రూపాయలు ఇవ్వాలి. పాఠశాల ప్రారంభం నాటికి ఇవ్వాల్సిన పుస్తకాలు రాధాకృష్ణ కిట్లను పూర్తి స్థాయిలో అందించాలి.లేని పక్షం లో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం,ఈ కార్యక్రమంౖాణఖాఖ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్ పీడీఎస్యూ నాయకులు జహీర్, సమద్, సుదర్శన్, శుభాన్, లోచన్, ముజ్జు, ముద్దు, హర్షద్, శర్మస్ తదితరులు పాల్గొన్నారు

## కాసుల కక్కుర్తి తోనేనా....???

### అనుమతి లేని దుకాణాలు కొనసాగింపు.




(ఇదినిజం ప్రతినిధి):::.కొత్త సూపరిండెంట్ వచ్చిన మారని తీరుఅనుమతి లేని వస్తువులే అధిక అమ్మకాలు కరెంటు బిల్లులు కట్టకపోయినా పర్వాలేదు అనేలా ఆసుపత్రి పరిపాలన విభాగం తీరు ఎణూ విభాగనికి చిల్లులు పడుతున్న చీమ కుట్టినట్టు కూడా లేని పరిస్థితి నూతన సూపరిండెంట్ మొండి బకాయిల మీద ద్రుష్టి పెడితే ఆసుపత్రి అభివృద్ధి కి నిధులు అనుమతి లేని దుకాణాలు తొలగించాలని కోరుతున్న కొందరు ఉద్యోగులు ప్రభుత్వ ఆసుపత్రి ని చిల్లర దుకాణాల కు అడ్డా గా మార్చిన వైనం గత సూపరిన్ డెంట్ అండ దండలతో కొనసాగిన అక్రమ వ్యాపారాలు ప్రస్తుతం అదే పరిస్థితి కొనసాగుతుందా???అక్రమ దుకాణాలను తొలగిస్తారా? లేదా పాత సూపరిన్ డెంట్ ఆలోచనలు కొనసాగిస్తారా వేచి చూడాలి..

## శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్.





చిత్తూరు జిల్లా, కాణిపాకం, (ఇదినిజం ప్రతినిధి);:.కాణిపాకం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన డీజీపీ.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్., చిత్తూరు జిల్లా లోని కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ డి.జి.పి లా అండ్ ఆర్డర్ మధుసూదన్ రెడ్డి, ఐపీఎస్., మరియు చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్., డీజీపీ తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆలయ అధికారుల ఆధ్వర్యంలో డీజీపీ కి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రంతో సత్కరించారు.ఆలయ దర్శనం అనంతరం డీజీపీ మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం కావాలని శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.రాష్ట్ర పోలీస్ శాఖ ప్రజలకు సమర్థవంతమైన, పారదర్శకమైన మరియు ప్రజా కేంద్రిత పోలీసు సేవలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, మహిళలు మరియు చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నివారణ, సాంకేతికత ఆధారిత ఆధునిక పోలీసింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా నియంత్రించడం సాధ్యమవుతుందని పేర్కొంటూ, ప్రతి పౌరుడు పోలీస్ శాఖకు సహకరించి శాంతియుత, సురక్షిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని డీజీపీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డి.జి.పి (లా అండ్ ఆర్డర్) మధుసూదన్ రెడ్డి, ఐపీఎస్., చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్., చిత్తూరు సబ్-డివిజన్ డి.ఎస్పీ జె.వెంకటనారాయణ, కాణిపాక దేవస్థానం ఈవో పెంచల కిషోర్, ఆలయ అధికారులు మరియు పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాధనాన్ని ముట్టుకుంటే చేతులు కాలిపోతాయి. ఐఏఎస్ వార్నింగ్.




ఇదినిజం ప్రతినిధి):పాల్పడేవారే కాదు.. ప్రజల సొమ్మును కాపాడే నిజాయతీపరులు కూడా ఉంటారని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ ఐఏఎస్ మరోసారి నిరూపించారు.కాకినాడ జిల్లాలో తాజాగా వెలుగుచూసిన ఒక భారీ అవినీతి వ్యవహారంపై ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జిల్లాలోని 61 గ్రామ పంచాయతీల్లో ఏకంగా ?1.91 కోట్ల మేర ప్రజాధనం దుర్వినియోగం మరియు అక్రమాలు జరిగినట్లు తనిఖీల్లో తేలింది. ఈ నిధుల మళ్లింపు వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కమిషనర్, బాధ్యులైన అధికారులకు నడిరోడ్డుపై గట్టి వార్నింగ్ ఇచ్చారు. అవినీతికి పాల్పడే వారి పట్ల శాఖాపరంగా ఎంత కఠినంగా ఉంటామో ఈ చర్యల ద్వారా స్పష్టం చేశారు. పన్నుల సొమ్ముపై నమ్మకం ద్రోహం.. ఉపేక్షించేది లేదు! ఈ సందర్భంగా ఐఏఎస్ అధికారి కృష్ణతేజ మాట్లాడుతూ.. సామాన్య ప్రజలు ఎంతో నమ్మకంతో, కష్టపడి సంపాదించిన డబ్బును ప్రభుత్వానికి పన్నుల రూపంలో చెల్లిస్తున్నారని గుర్తుచేశారు. ఆ నమ్మకాన్ని కాపాడాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. "ప్రజాధనాన్ని ముట్టుకుంటే చేతులు కాలిపోతాయి" అంటూ అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించేలా హెచ్చరించారు. ప్రజల సొమ్మును స్వార్థ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోనని, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు ఉంటాయని తేల్చి చెప్పారు. కృష్ణతేజ తీసుకున్న ఈ నిర్ణయం మరియు ఇచ్చిన వార్నింగ్ ప్రస్తుతం ఏపీ వ్యాప్తంగా ప్రభుత్వ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# డైరీ చెప్పిన 'అధిక వేడి' కథలు..



**ఉష్ణోగ్రతలు పెరగడం, వడగాల్పులు, ఆరోగ్య సమస్యలను ప్రస్తావిస్తూ ఎన్నో నివేదికలు వచ్చాయి. అయితే పెరుగుతున్న వేడి గాలులు నాలుగు గోడల మధ్య నలిగిపోతున్న కుటుంబాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయి? ఎండలో పనులు చేస్తున్న వారి ఆర్థిక, శారీరక, మానసిక పరిస్థితులను ఏ విధంగా మారుస్తున్నాయి? అనేది ఎవరూ కచ్చితంగా అంచనా వేయలేరు. కనీసం ఆ బాధను అనుభవిస్తున్న వారు తమ అనుభవాలను స్వయంగా నమోదు చేస్తున్నారా? అంటే... అదీ చెప్పలేం. ఆ లోటును గుర్తించిన ఢిల్లీకి చెందిన 'గ్రీన్‌పీస్' అనే ఓ ప్రైవేటు సంస్థ నగరంలోని ఇరుకు గదుల్లో నివసించే వారితో 'గర్మీ ఖాతా' పేరుతో డైరీలు రాయించింది. ఆ డైరీల్లో సామాన్యులు స్వయంగా రాసిన ప్రతి అక్షరం... వాతావరణ మార్పులు జీవితాలను ఎంతలా అతలాకుతలం చేశాయో చెప్పడానికి నిదర్శనంగా నిలిచింది.**




తూర్పు ఢిల్లీ సుందర్ నగరి స్లమ్ ఏరియాలో రెండు, మూడు అంతస్తుల భవనాలు అగ్గిపెట్టెల మాదిరిగా వరుసగా ఉంటాయి. ఆ భవనాల్లో ఒక గదిలో 25 ఏళ్ల పూజ ఎనిమిది మంది కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తోంది. తనకిచ్చిన హీట్ డైరీలో ఆమె ఇలా రాసుకుంది. "బయట 41 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉన్నప్పుడు మా ఇంట్లో కూడా అదే పరిస్థితి ఉంది. తేడా ఏమీ లేదు."

పూజ ఉంటున్న గదిలో సీలింగ్‌కు అమర్చిన ఫ్యాన్ పగుళ్లను ప్లాస్టర్‌తో కవర్ చేశారు. ఆ ఫ్యాన్ తలకు తగులుతున్నంత ఎత్తులోనే ఉంది. ఆ గదిలోకి గాలి, వెలుతురు వచ్చే వీలు లేదు. ఆ గది కొన్ని సార్లు లివింగ్ రూమ్‌గా, రాత్రుళ్లు బెడ్‌రూమ్‌గా, ఇంకొన్ని సార్లు ఒకేసారి అన్ని పనులు చేసుకునేలా మారిపోతుంది. గదిలో ఓ మూల సోఫా, మరో మూల స్టడీ టేబుల్ ఉన్నాయి. ఇంకా మొత్తం కుటుంబానికి అవసరమైన సామగ్రి అంతా అక్కడే పెట్టుకున్నారు. వేసవి వేడిలో భవన నిర్మాణరంగ పనికి వెళ్లడం కష్టంగా ఉండి పూజ తండ్రి చాలారోజులు పనికి వెళ్లలేదు. సైకిల్‌పై రోజూ పనికి వెళ్లే అతను ఒకసారి కళ్లు తిరిగి పడిపోయినట్లు కూడా పూజ డైరీలో రాసుకుంది. మందులకు డబ్బులు ఖర్చవుతాయని ఒక రోజు సెలవు తీసుకుని అతను పనికి వెళ్లిన సంగతి కూడా రాసింది.

2023లో ఢిల్లీ గణాంక హ్యాండ్‌బుక్‌లో ప్రస్తావించిన అంశాల ప్రకారం... పూజలాంటి ఒకే గదిలో నివసించే కుటుంబాలు ఢిల్లీ మొత్తం నివాసితుల్లో 32.2 శాతం ఉన్నాయి. వాతావరణ పారామీటర్లను అంచనా వేసే కేంద్రాలు ఢిల్లీలో ఐదు మాత్రమే ఉన్నాయి. అవి కూడా పచ్చని, విశాలమైన ప్రభుత్వ స్థలాల్లో ఉన్నాయి. ఈ కేంద్రాలు ఒకే గదిలో రేకుల కప్పులున్న ఇరుకైన ఇళ్లల్లో నివసించే వారి జీవన అనుభవాలను అంచనా వేయలేకపోతున్నాయి. ఈ పరిస్థితుల్లోనే 'గ్రీన్‌పీస్' ముందుకు వచ్చింది. మే నెల నుంచి ఢిల్లీ వ్యాప్తంగా సుందర్ నగరిలోని 20 కుటుంబాలు, ఇతర ప్రాంతాల్లో 50 మంది నివాసితులతో సర్వే ప్రారంభించింది. నివాసితులకు ఒక డైరీని ఇచ్చి అందులో తమ దైనందిన జీవితాలను అధిక ఉష్ణోగ్రతలు ఎలా ప్రభావితం చేస్తున్నాయో రాయమని చెప్పింది.

**డైరీ ఉద్దేశం ఇది...**

వాతావరణ కేంద్రాలు సేకరించే సమాచారం ఆస్పత్రి రికార్డులపైనే ఆధారపడి ఉంటుంది. ఇక్కడ లోపించిన వివరాలను ప్రత్యక్ష సాక్ష్యాలతో నమోదు చేయడమే ఈ డైరీ ఉద్దేశం. ఇందులో 9 ప్రశ్నలను ఉంచారు. వాటి సాయంతో ఆరోగ్యం, పని, నిద్ర, ఇంటి పనులను అధిక వేడి ఎలా ప్రభావితం చేస్తుందో ఇందులో పాల్గొనే వారు రాస్తున్నారు. 16 ఏళ్ల నస్రీన్ ఇలా రాసింది. "వేడి కారణంగా తన తండ్రి పదే పదే పనికి వెళ్లకపోవడంతో ఫ్యాక్టరీ జీతం తగ్గించి ఇచ్చింది. దీంతో ఈద్ వేడుకలు జరుపుకోవడానికి తమ కుటుంబం చాలా ఇబ్బంది పడింది." సుందర్ నగరిలో కూరగాయల బండి నడిపే 22 ఏళ్ల రాజు ఇలా రాశాడు. "వేడి కారణంగా టమోటాలు త్వరగా పాడైపోయాయి. దీంతో ఎక్కువ ధరకు తక్కువ పరిమాణంలో వాటిని కొనుక్కోవాల్సి వచ్చింది." వేడి కారణంగా రాజు వాళ్ల అమ్మ, అమ్మమ్మ బయటకు వెళ్లి కూరగాయలు అమ్మలేకపోయారు.

**ఇంకా ఏమున్నాయంటే...**

భర్త, ఇద్దరు పిల్లలతో ఒకే గదిలో నివసిస్తున్న రేష్మ ఉక్కపోత నుంచి ఉపశమనం కోసం సీలింగ్ ఫ్యాన్ వేసినప్పుడు "ఊపిరి ఆడడం లేదు" అని రాసుకుంది. "ఫ్యాన్ వేడి గాలిని తిప్పడం మొదలుపెట్టగానే నేను గుమ్మం దగ్గర కూర్చుని ఊపిరి పీల్చుకోవడానికి ప్రయత్నిస్తాను. రాత్రి పూట తలుపులు మూసివేసినప్పుడు కూడా ఆ పరిస్థితే ఉంటోంది" అని రాసుకుంది. ప్రతి వేసవిలో తనకు రక్తపోటు ఎక్కువవుతోందని కూడా గుర్తించింది. నిద్ర పట్టక నిద్ర మాత్రలు వేసుకుంటున్న విషయాన్ని కూడా డైరీలో ప్రస్తావించింది. "నీళ్లు తాగడానికి పదే పదే లేవడం వల్ల వేసవి రాత్రుళ్లు సరిగ్గా నిద్రపోలేకపోతున్నాను" అని కూడా డైరీలో నమోదు చేసింది. రేష్మ చెప్పిన ఈ కష్టాలన్నీ ఆమె కూతుళ్లు డైరీలో రాశారు.


నస్రీన్, రేష్మ, రాజు ప్రస్తావించిన ప్రతి కష్టం ఢిల్లీ వాసులకే పరిమితం కాదు. చాలీచాలని ఇరుకు గదుల్లో నివసిస్తున్న ప్రతి ఒక్కరిదీ. 'గ్రీన్‌పీస్ ఇండియా' వాతావరణ, ఇంధన విభాగ ప్రచారకర్త ఆకిజ్ ఫరూక్ దీని గురించి మాట్లాడుతూ... "అధిక ఉష్ణోగ్రతలు మానవ హక్కులకు సంబంధించిన అంశం. ప్రజలను విపరీతంగా ప్రభావితం చేసే ఈ విషయంలో వ్యక్తిగత అనుభవాలకు చోటు లేకుండా పోతోంది. ఆ లోటు భర్తీ చేయాలంటే ప్రతి ఒక్కరూ తరచూ తాము ఎదుర్కొంటున్న సమస్యలను నమోదు చేయాలి" అంటున్నారు.

అయితే మారుతున్న వాతావరణం గురించి కలత చెందే ప్రతి ఒక్కరూ ఆ మార్పును, దాని పర్యవసానంగా ప్రభావితమవుతున్న జీవితాలను నమోదు చేయడంతో పాటు, ప్రత్యామ్నాయ విధానాల వైపు అడుగులు వేయాలి. వాతావరణ మార్పుల ప్రభావాన్ని గణాంకాలు కొంతవరకే చెప్పగలవు. కానీ పూజ, నస్రీన్, రాజు, రేష్మ వంటి వారి డైరీల్లో నమోదైన అనుభవాలే ఆ గణాంకాలకు జీవం పోస్తాయి. అందుకే మారుతున్న వాతావరణాన్ని నమోదు చేయడంతో పాటు, దాని వల్ల మారిపోతున్న జీవితాలనూ నమోదు చేయాల్సిన అవసరం ఉంది. అలాంటి అనుభవాలే సమస్య తీవ్రతను సమాజానికీ, పాలకులకూ మరింత స్పష్టంగా తెలియజేస్తాయి. అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయి.

## వీకెండ్ థెరపీ.. ఉపశమనం కోసం వెల్‌నెస్ సెంటర్లకు

**నగటున రూ.4వేల ఖర్చు**

హైదరాబాద్ సిటీ: వారానికి ఐదు రోజులు అలసి సొలిసిన మనసులు వారాంతాలలో పబ్‌లు, షికార్లు అంటూ తిరగడం అతి సాధారణం కావొచ్చేమో కానీ, ఇటీవలి కాలంలో ఆ ధోరణి కొంత మారింది. శరీరాన్ని పునరుత్తేజం చేసుకోవడానికి స్పా, వెల్‌నెస్ సెంటర్‌లకు వెళ్తున్నారు. డీప్ టిష్యూ మసాజ్‌తో కండరాలను తేజోమయం చేసుకుంటూనే, ఫుట్ రిఫ్లెక్సాలజీతో ఇన్‌స్టెంట్ రిలాక్సేషన్ పొందుతున్నారు. కొద్ది నెలలుగా ఆయుర్వేద శిరోధార మొదలు ఆధునిక హాట్ స్టోన్ థెరపీ, స్వీడిష్ మసాజ్‌ల వరకూ నగరవాసులు ట్రై చేసేస్తున్నారు. వారానికి 1500 నుంచి నాలుగు వేల రూపాయల వరకూ ఖర్చు చేస్తున్నారు.




**రీసెట్ కావాలంటే..**

కార్పొరేట్ ఉద్యోగులు రోజుకు 9-10 గంటలు ల్యాప్‌ట్ప?పలతో కుస్తీ పడుతుండటం వల్ల మూడు పదుల వయసులోనే మెడనొప్పులు, నడుమ నొప్పులు, భుజాలు పట్టేయడం లాంటి సమస్యలెన్నో వస్తున్నాయి. హాస్పిటల్స్‌కు వెళ్లడంకంటే వెల్‌నెస్ రికవరీ సెంటర్లకు వెళ్లడానికే ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. ఇదిగో ఈ కారణం చేతనే ఐటీ కారిడార్‌తో పాటుగా జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ లాంటి ప్రాంతాలలోని పలు వెల్‌నెస్, స్పాసెంటర్లు విపరీతమైన రద్దీతో నడుస్తున్నాయి. వారాంతాలలో కొన్ని సెంటర్లలో అపాయింట్‌మెంట్ దొరకడం కూడా కష్టంగా ఉంటోంది. ఇటీవలి కాలంలో మైండ్ స్పేస్, గచ్చిబౌలి, మాదాపూర్ లాంటి ప్రాంతాలలో క్విక్ హెడ్, ఫుట్ మసాజ్ సేవలకు డిమాండ్ పెరిగిందని కేవలం అరగంటలో పూర్తయ్యే ఈ సేవలతో ఉద్యోగులు ఒత్తిడి తగ్గించుకోగలుగుతున్నాని నిపుణులు చెబుతున్నారు. రిలాక్సేషన్ కోసం మాత్రమే కాకుండా బరువు తగ్గడానికి, యాంటీ ఏజింగ్ ట్రీట్‌మెంట్స్ కోసం కూడా ప్రత్యేకంగా వెల్‌నెస్, మెడికల్ స్పా సేవలను వినియోగించుకుంటున్నారు. అరగంట కోసమే 1000-1800 రూపాయలను చెల్లించడానికి ఐటీ ఉద్యోగులు సిద్ధమవుతున్నారని పలు స్పా సెంటర్ల ప్రతిని?ధులు చెబుతున్నారు. ఈ ఆదరణ కారణంగానే ఇండియాలో వెల్‌నెస్, స్పా మార్కెట్ విలువ 18,500 కోట్లు ఉంటే, హైదరాబాద్ వాటా 1800-2200 కోట్ల రూపాయలుగా ఉండొచ్చని కొన్ని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

**సంపన్నుల నుంచి సామాన్యులకు...**

వెల్‌నెస్ అంటే గతంలో విలాసంగానే చూసేవారు. ఆ ధోరణి ఇటీవలి కాలంలో పూర్తిగా మారిపోయింది. నిద్ర సరిగా పట్టకపోవడం, మెడ, భుజాలు పట్టేయడం, మానసిక ప్రశాంతత లేకపోవడం వంటి సమస్యలకు స్పా సేవలను వినియోగించుకుంటున్నారు. మరీ ముఖ్యంగా ఒత్తిడి నుంచి ఉపశమనం కోసం ఇటీవలి కాలంలో ఎక్కువ మంది వెల్‌నెస్, స్పా సేవలకు జై కొడుతున్నారు. ఇదే విషయమై నగరంలో పలు హోటల్స్‌లో వెల్‌నెస్ స్పా సెంటర్‌లను నిర్వహిస్తున్న ఓ సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ వెల్‌నెస్ అంటే గతంలో సంపన్నులకు మాత్రమే అనే అపోహలో జనం ఉండేవారు. కానీ, ఇటీవలి కాలంలో ఈ సేవలను అందరూ వినియోగించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. స్పాతో వెల్‌నెస్ ఎలా సాధ్యమవుతుందంటే డీప్ టిష్యూ మసాజ్ లేదంటే ఆయుర్వేద థెరపీల వల్ల కండరాల నొప్పులు తగ్గుతాయి. రక్తప్రసరణ మెరుగవుతుంది.' అని చెప్పుకొచ్చారు.

**కార్యాలయాల్లో వెల్‌నెస్ కార్యక్రమాలు**

ఃఇటీవలి కాలంలో పలు కార్పొరేట్ కంపెనీలు తమ ఉద్యోగుల ఆరోగ్యానికి అమిత ప్రాధాన్యతనిస్తూ 2-3 నెలలకోమారు వెల్‌నెస్ కార్యక్రమాలను చేస్తున్నాయి. నిష్ణాతుల సలహాలు, సూచనలు అందేలా చేస్తున్నాయి, ఇంకొన్ని కంపెనీలు ఈ కార్యక్రమాలకు ఇంకాస్త అదనపు ప్రయోజనాలను సైతం జోడిస్తూ స్పా కూపన్‌లను కూడా అందిస్తున్నాయి.

## చెవి గులిమి.. ఆరోగ్య రహస్యాలను చెబుతుందా?

చెవి గులిమి కేవలం చెవిని రక్షించడమే కాదు, మన ఆరోగ్యం గురించి కూడా కొన్ని ముఖ్యమైన సంకేతాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. గులిమి రంగు కొన్ని ఆరోగ్య సమస్యలకు సూచన కావచ్చని అంటున్నారు. మన శరీరంలో ఏదైనా ఆరోగ్య సమస్య ఏర్పడితే అది వివిధ లక్షణాల ద్వారా సంకేతాలు ఇస్తుంది. అదే విధంగా చెవిలో ఏర్పడే గులిమి ) కూడా ఆరోగ్య పరిస్థితుల గురించి కొన్ని సూచనలు ఇవ్వగలదని నిపుణులు చెబుతున్నారు. చెవి గులిమి రంగు కొన్ని ఆరోగ్య సమస్యలను గుర్తించడంలో సహాయపడవచ్చని అంటున్నారు. చాలామంది చెవిలో గులిమి కనిపించగానే వెంటనే ఇయర్‌బడ్స్‌తో శుభ్రం చేయడానికి ప్రయత్నిస్తారు. కానీ చెవి గులిమి అనేది చెవిని రక్షించే సహజ రక్షణ వ్యవస్థలో భాగం. ఇది దుమ్ము, ధూళి, బ్యాక్టీరియా వంటి హానికర పదార్థాలు చెవిలోకి వెళ్లకుండా అడ్డుకుంటుంది.



**చెవి గులిమి రంగులు ఏమి సూచిస్తాయి?**

లేత గోధుమ లేదా పసుపు రంగు ఇది సాధారణంగా ఆరోగ్యకరమైన చెవి గులిమికి సంకేతంగా భావిస్తారు. ముదురు గోధుమ రంగు చెవిలో గులిమి చాలా కాలంగా పేరుకుపోయిందని సూచించవచ్చు. ఎరుపు లేదా ముదురు ఎరుపు రంగు చెవి లోపల చిన్న గాయం లేదా రక్తస్రావం జరిగి ఉండే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో వైద్యులని సంప్రదించడం మంచిది. ఆకుపచ్చ లేదా క్రీమ్ రంగుఇది చెవిలో ఇన్ఫెక్షన్ ఉన్నట్లు సూచించవచ్చు. ముఖ్యంగా దుర్వాసన, నొప్పి లేదా చీము వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుల సలహా తీసుకోవాలి.

**చెవిలో గులిమి ఎందుకు పేరుకుపోతుంది?**

చెవి గులిమి దుమ్ము, మురికి, బ్యాక్టీరియాను బంధించి చెవిని రక్షిస్తుంది. అయితే గులిమి అధికంగా ఉత్పత్తి కావడం, చెవిని తరచూ ఇయర్‌బడ్స్‌తో శుభ్రం చేయడం, ఇయర్‌ఫోన్లు ఎక్కువసేపు ఉపయోగించడం, చెవి కాలువ ఇరుకుగా ఉండటం వంటి కారణాల వల్ల గులిమి పేరుకుపోవచ్చు.

**చెవి నుంచి దుర్వాసన వస్తే?**

చెవి నుంచి దుర్వాసన రావడం సాధారణంగా ఇన్ఫెక్షన్‌కు సంకేతంగా పరిగణిస్తారు. బ్యాక్టీరియా లేదా ఫంగస్ ఇన్ఫెక్షన్ల వల్ల ఈ సమస్య తలెత్తవచ్చు. దీనితో పాటు తల తిరగడం, చెవిలో శబ్దం, వినికిడి తగ్గడం లేదా చెవి మూసుకుపోయినట్లు అనిపించడం వంటి లక్షణాలు కనిపించవచ్చు. వయసు పెరిగే కొద్దీ చెవిలోని గ్రంథులు తక్కువ స్రావం ఉత్పత్తి చేస్తాయి. దీంతో గులిమి పొడిగా లేదా పొరలుగా కనిపించవచ్చు. ఇది సాధారణంగా ఆందోళన చెందాల్సిన విషయం కాదు.




# అనిల్ మరో హిట్‌కు స్కెచ్ వేసేశాడా?



ముఖ్యంగా శ్రీనివాస్ రెడ్డి టైమింగ్, రఘుబాబు స్పెషల్ డైలాగ్ డెలివరీకి అనిల్ రాసే కామెడీ సీన్స్ బాగా సెట్ అవుతాయని ఇప్పటికే పలుమార్లు రుజువైంది. కామెడీని తన సినిమాల ప్రధాన బలంగా మార్చుకుని వరుస సక్సెస్‌లు అందుకుంటున్న డైరెక్టర్ అనిల్ రావిపూడి మరోసారి తనకు బాగా కలిసి వచ్చిన సెంటిమెంట్‌ను కొనసాగిస్తున్నట్లు టాలీవుడ్‌లో చర్చ జరుగుతోంది. ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునే ఎంటర్టైన్మెంట్ ను అందించడంలో ప్రత్యేక శైలిని ఏర్పరుచుకున్న అనిల్, ప్రతి సినిమాలో కథకు తగ్గట్టుగానే కామెడీ ట్రాక్‌ను డిజైన్ చేస్తుంటాడు. అందులో భాగంగానే తనకు బాగా వర్కౌట్ అయిన నటీనటులను పదేపదే రిపీట్ చేయడం ఆయనకు అలవాటుగా మారింది. ప్రస్తుతం వెంకటేష్, కళ్యాణ్ రామ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న మల్టీస్టారర్‌లో కూడా శ్రీనివాస్ రెడ్డి, రఘుబాబు కీలక కామెడీ పాత్రల్లో కనిపించనున్నట్లు సమాచారం. ఈ వార్త బయటకు వచ్చినప్పటి నుంచి అనిల్ రావిపూడి మరోసారి తన సక్సెస్ కామెడీ ఫార్ములాను నమ్ముకున్నాడనే అభిప్రాయం ఇండస్ట్రీ వర్గాల్లో వ్యక్తమవుతోంది అనిల్ కెరీర్‌ను పరిశీలిస్తే ఈ సెంటిమెంట్ కొత్తదేమీ కాదు. తన మొదటి సినిమా పటాస్ నుంచి సుప్రీమ్, రాజా ది గ్రేట్, ఆ తర్వాత వచ్చిన పలు సినిమాల వరకు శ్రీనివాస్ రెడ్డి, రఘుబాబులకు కథలో ప్రాధాన్యం ఉన్న పాత్రలు ఇచ్చాడు. కేవలం రెండు మూడు కామెడీ సీన్లకే పరిమితం చేయకుండా, కథను ముందుకు తీసుకెళ్లే క్యారెక్టర్లుగా వారిని ఉపయోగించడం అనిల్ స్పెషాలిటీ అని చెప్పాలి. అదే కారణంగా ఆ క్యారెక్టర్లు ఆడియన్స్ మదిలో నిలిచిపోయాయి. ముఖ్యంగా శ్రీనివాస్ రెడ్డి టైమింగ్, రఘుబాబు స్పెషల్ డైలాగ్ డెలివరీకి అనిల్ రాసే కామెడీ సీన్స్ బాగా సెట్ అవుతాయని ఇప్పటికే పలుమార్లు రుజువైంది. థియేటర్లలో ఆడియన్స్ పొట్టచెక్కలయ్యేలా నవ్వుకున్న ఎన్నో సీన్స్ ఈ కాంబినేషన్ నుంచే వచ్చాయి. అందుకే ఈ ఇద్దరు మరోసారి అనిల్ సినిమాలో కనిపించబోతున్నారనే ప్రచారం అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది.


# జయకృష్ణకు హిట్ ఇస్తే గేమ్ చేంజ్..





అజయ్ భూపతి ప్లాన్ ఇదే సొంత అన్నయ్య కొడుకు సినిమా కావడం, వెనుక అశ్వినిదత్ లాంటి అగ్ర నిర్మాతల సపోర్ట్ ఉండటంతో ఈ సినిమాకు భారీ బిజినెస్ జరుగుతోంది.ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మరో వారసుడు వెండితెరకు పరిచయం కాబోతున్నాడు. సూపర్ స్టార్ మహేష్ బాబు అన్నయ్య, దివంగత రమేష్ బాబు కొడుకు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా నటిస్తున్న 'శ్రీనివాస మంగాపురం' వచ్చే నెల 9న విడుదలవుతోంది. ప్రయోగాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన డైరెక్టర్ అజయ్ భూపతి ఈ సినిమాతో జయకృష్ణను గ్రాండ్‌గా లాంచ్ చేయబోతున్నాడు. ఈ క్రేజీ ప్రాజెక్ట్ కి హిట్ ఇస్తే అజయ్ రేంజ్ పెరగడమే కాకుండా, ఆయన కెరీర్ గేమ్ చేంజ్ అవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. ఆ వివరాలు చూద్దాం.. ఈసారి పక్కా మాస్ రూట్: ఆర్ఎక్స్ 100, మంగళవారం వంటి సినిమాలతో డిసెంట్ సక్సెస్ అందుకున్న అజయ్ భూపతి ఎప్పుడూ డిఫరెంట్ కథలనే ఎంచుకుంటాడు. అయితే ఈసారి జయకృష్ణ కోసం ఆయన రూట్ మార్చాడు. 'శ్రీనివాస మంగాపురం' ఒక ప్యూర్ లవ్ స్టోరీ అయినప్పటికీ, ఇందులో థియేటర్లలో ఈలలు వేయించే రేంజ్‌లో పక్కా మాస్, కమర్షియల్ ఫ్లేవర్ ఉండేలా ప్లాన్ చేశాడు. ఇక ఈ మాస్ కంటెంట్ కొత్త హీరోకు ప్లస్ అవుతుందని అజయ్ గట్టి నమ్మకంతో ఉన్నాడు. మహేష్ బాబు గుడ్ బుక్స్ లో చోటు: గతంలో రామ్ చరణ్‌ను పూరీ జగన్నాథ్, మహేష్, బన్నీలను రాఘవేంద్రరావు సక్సెస్‌ఫుల్‌గా ఇండస్ట్రీకి పరిచయం చేశారు. ఇప్పుడు అజయ్ భూపతి కూడా అదే రేంజ్‌లో జయకృష్ణకు ఒక బంపర్ హిట్ ఇస్తే, ఆయన క్రేజ్ నెక్స్ట్ లెవెల్‌కు వెళ్తుంది. అంతేకాకుండా తన అన్న కొడుకును సక్సెస్‌ఫుల్‌గా లాంచ్ చేసినందుకు మహేష్ బాబు గుడ్ బుక్స్ లో కూడా అజయ్ చోటు సంపాదించుకుంటాడు. ఇక దీనివల్ల భవిష్యత్తులో మరిన్ని మెరుగైన అవకాశాలు వస్తాయి. ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు మహేష్ బాబు చీఫ్ గెస్ట్:సొంత అన్నయ్య కొడుకు సినిమా కావడం, వెనుక అశ్వినిదత్ లాంటి అగ్ర నిర్మాతల సపోర్ట్ ఉండటంతో ఈ సినిమాకు భారీ బిజినెస్ జరుగుతోంది. వచ్చే వారం జరగబోయే గ్రాండ్ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు మహేష్ బాబు ముఖ్య అతిథిగా రాబోతున్నారు. తన అల్లుడి లాంచింగ్ మూవీ గురించి మహేష్ ఏం మాట్లాడబోతున్నారా అని అటు అభిమానులు, ఇటు చిత్ర యూనిట్ ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. కలెక్షన్ కింగ్ మోహన్ బాబు స్పెషల్ అట్రాక్షన్: ఈ సినిమాలో సీనియర్ హీరోయిన్ రవీనా టాండన్ కూతురు రషా తదాని హీరోయిన్‌గా పరిచయం అవుతోంది. అన్నింటికంటే ముఖ్యంగా, కలెక్షన్ కింగ్ మోహన్ బాబు ఇందులో ఒక పవర్‌ఫుల్ పాత్ర పోషించడం సినిమాకు పెద్ద అసెట్. గతంలో రమేష్ బాబుతో కలిసి నటించిన మోహన్ బాబు.. ఇప్పుడు ఆయన కొడుకు జయకృష్ణతోనూ స్క్రీన్ షేర్ చేసుకోవడం విశేషం. అజయ్ భూపతికి ఈ శ్రీనివాస మంగాపురం సినిమాతో మెప్పించాల్సిన బాధ్యత ఎక్కువగా ఉంది. ఘట్టమనేని వారసత్వాన్ని నిలబెడుతూ జయకృష్ణను ఒక మాస్ హీరోగా ప్రెజెంట్ చేయడంలో అజయ్ సక్సెస్ అయితే, ఇండస్ట్రీలో ఆయన రేంజ్ మారిపోతుంది. వచ్చే నెల 9న రాబోతున్న ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

# ఐటమ్ పాటను తప్పుగా చూసే రోజుల్లో ఊర్మిళ సాహసం!



ఏళ్ల తరబడి బాలీవుడ్ చిత్రసీమలో అత్యంత ప్రజాదరణ పొందిన నృత్య గీతాలలో ఒకటిగా నిలిచిన -చమ్మా చమ్మా- పాట అసలు ఊర్మిళ కనిపించకపోయేదేమో! బాలీవుడ్ చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ఆదరణ పొందిన నృత్య గీతాలలో -చమ్మా చమ్మా- ఒకటి. ఈ అద్భుతమైన పాటలో తన అద్భుతమైన డ్యాన్స్‌తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన ప్రముఖ నటి ఊర్మిళా మాతోండ్కర్ తన కెరీర్‌లోనే అత్యంత మరపురాని ఈ పాట గురించి ఆసక్తికరమైన విషయాలను షేర్ చేసారు. అప్పట్లో ఐటెం సాంగ్స్ పై ఉన్న కొన్ని సామాజిక అపోహల కారణంగా... తాను ఈ చార్ట్‌బస్టర్ పాటలో నర్తించడానికి మొదట్లో పూర్తిగా నిరాకరించానని ఒక పాపులర్ డ్యాన్స్ రియాలిటీ షో ఐదవ సీజన్‌లో ప్రత్యేక అతిథిగా పాల్గొన్నప్పుడు వెల్లడించారు. 1998లో వచ్చిన -చైనా గేట్- చిత్రంలోని ఈ స్పెషల్ ట్రాక్ మేకింగ్ గురించి ఊర్మిళా మాట్లాడుతూ.. అప్పట్లో ఈ సాంగ్ ఆఫర్ తన వద్దకు ఎలా వచ్చిందో గుర్తుచేసుకున్నారు. అగ్ర దర్శకుడు రాజ్‌కుమార్ సంతోషి ఈ సినిమాలో ఒక ప్రత్యేక ఐటెం సాంగ్‌లో నటిస్తే బాగుంటుందని తనను కోరినట్లు ఊర్మిల చెప్పారు. అయితే ఆ కాలంలో ఐటెం సాంగ్స్‌ను ప్రేక్షకులు... పరిశ్రమ వర్గాలు చాలా ప్రతికూల కోణంలో చూసేవారని.. అందుకే తాను దానికి పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నానని పేర్కొన్నారు. కానీ ఆ తర్వాత దర్శకుడు రాజ్‌కుమార్ సంతోషి తన అద్భుతమైన విజన్‌ను వివరించి.. తన ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చేశారు. గతంలో ఎన్నో ఏళ్ల క్రితం వచ్చిన కొన్ని నృత్య గీతాలను, వాటి కొరియోగ్రఫీని ప్రజలు ఇప్పటికీ ఎలాగైతే గుర్తుపెట్టుకుంటారో.. అదే విధంగా కాలేజీ యువత నుండి సామాన్యుల వరకు అందరి మనస్సుల్లో నిలిచిపోయేలా అంతకంటే మెరుగైన ఒక క్లాసిక్ సాంగ్‌ను సృష్టించడమే తన లక్ష్యమని దర్శకుడు ఊర్మిళకు నమ్మకం కలిగించారు. ఈ క్రమంలోనే ఆ పాట చిత్రీకరణకు సంబంధించిన ఒక ఆసక్తికరమైన తెరవెనుక రహస్యాన్ని కూడా ఊర్మిళా షేర్ చేసారు. ఈ పాట షూటింగ్‌ను పూర్తి చేయడానికి కొరియోగ్రాఫర్ గణేష్ ఆచార్య మాస్టర్ మొదట 12 రోజుల పాటు సుదీర్ఘమైన ప్రణాళికను సిద్ధం చేసుకున్నట్లు వివరించారు. మూడు రోజుల్లోనే ముగిసిన షూటింగ్: అయితే ఊర్మిళా అంకితభావం, అద్భుతమైన నృత్య ప్రతిభ కారణంగా పన్నెండు రోజుల పాటు ప్లాన్ చేసిన ఆ భారీ సాంగ్ షూటింగ్‌ను కేవలం మూడు రోజుల్లోనే విజయవంతంగా పూర్తి చేయడం విశేషం. ఈ అసాధారణమైన వేగం - నాణ్యత ఆ సమయంలో చిత్ర యూనిట్‌ను సైతం ఆశ్చర్యపరిచాయి. సదరు డ్యాన్స్ రియాలిటీ షోకు జడ్జిగా వ్యవహరిస్తున్న మరో ప్రముఖ నటి కరిష్మా కపూర్ కూడా ఈ పాట విడుదలైన సమయంలో సృష్టించిన ఇంపాక్ట్ ఎలాంటిదో గుర్తుచేసుకున్నారు. ఆ రోజుల్లోనే తాను ఈ పాటను చూసి ఫిదా అయ్యానని, ఊర్మిళా నటన - డ్యాన్స్ చాలా అద్భుతంగా ఉన్నాయంటూ ప్రత్యేకంగా ప్రశంసించినట్లు కరిష్మా పేర్కొన్నారు. కాలపరీక్షను తట్టుకొని .. ఏళ్ల తరబడి బాలీవుడ్ చిత్రసీమలో అత్యంత ప్రజాదరణ పొందిన నృత్య గీతాలలో ఒకటిగా నిలిచిన -చమ్మా చమ్మా- పాట అసలు ఊర్మిళ కనిపించకపోయేదేమో! కాన దర్శకుడి పట్టుదల, విజన్- నటి ప్రతిభ కలిసి ఈ రోజుకీ పార్టీలు, వేడుకల్లో మార్మోగే ఒక యూనిక్ ట్రాక్‌ను ప్రేక్షకులకు అందించాయి. ఊర్మిళా మాతోండ్కర్ తాజాగా వెల్లడించిన ఈ ఆసక్తికరమైన విషయాలు... ఆ క్లాసిక్ ఐటమ్ పాట వెనుక ఉన్న కష్టాన్ని..ప్రయాణాన్ని అభిమానులకు ఒక సరికొత్త కోణంలో పరిచయం చేశాయి

# మా ఇంటి బంగారం : సీక్వెల్ ప్రకటించిన మేకర్స్.. ఎప్పుడొస్తుంది




సమంత హీరోయిన్‌గా, నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించింది. ఈ సంచలన విజయం అందించిన ఉత్సాహంతో చిత్ర యూనిట్ వైజాగ్‌లో గ్రాండ్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ వేదికపై చిత్ర రచయిత, సమంత భర్త రాజ్ నిడిమోరు మాట్లాడుతూ.. మరో రెండేళ్లలో ఈ సినిమాకు సీక్వెల్ రాబోతున్నట్లు ప్రకటించారు. మొదట ఆయన ప్రేక్షకులను అడగ్గా, ఆడియన్స్ నుండి వచ్చిన భారీ రెస్పాన్స్ చూసి పార్ట్-2ని అధికారికంగా కన్ఫర్మ్ చేశారు.ఇప్పటికే తన మైండ్‌లో ఒక ఐడియా ఉందని, సేమ్ టీమ్‌తోనే ఈ సీక్వెల్ ఉంటుందని రాజ్ తెలిపారు. ఒక సినిమాకు పార్ట్-2 చేయాలనే ఇన్‌స్పిరేషన్ తనకు కలగడం ఇదే తొలిసారి అని, రాబోయే చిత్రం డబుల్ ఫన్, డబుల్ ఎక్సైట్‌మెంట్‌తో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# ఆ యంగ్ హీరో సినిమా కోసం సుకుమార్..?



స్టార్ డైరెక్టర్ సుకుమార్ ఒకవైపు రామ్ చరణ్‌తో తన నెక్స్ట్ భారీ చిత్రాన్ని తెరకెక్కిస్తూనే, మరోవైపు నిర్మాతగా తన 'సుకుమార్ రైటింగ్స్' బ్యానర్ పరిధిని మరింత విస్తరిస్తున్నాడు. ప్రియదర్శి హీరోగా ఓ కొత్త సినిమాను లాంచ్ చేసిన ఆయన, ఇప్పుడు టాలీవుడ్‌లో మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టబోతున్నాడు. తాజా సమాచారం ప్రకారం.. స్టార్ బాయ్ సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా రాబోయే ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను సుకుమార్ సమర్పించనున్నాడు.ఈ చిత్రం ద్వారా సుకుమార్ వద్ద అసోసియేట్‌గా పనిచేస్తున్న బాబీ దర్శకుడిగా పరిచయం కానున్నాడట. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న సిద్ధూ, సుకుమార్ కాంబినేషన్‌లో సినిమా అనగానే ఇండస్ట్రీ వర్గాల్లో అప్పుడే అంచనాలు మొదలయ్యాయి.ఇప్పటికే 'కుమారి 21ఎఫ్', 'ఉప్పెన', 'విరూపాక్ష' వంటి వైవిధ్యమైన బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన సుకుమార్ రైటింగ్స్ బ్యానర్.. టాలీవుడ్‌లో కొత్త ప్రతిభను ప్రోత్సహించడంలో ముందుంటోంది.

# ఆస్కార్ రేసులో మనోళ్లు: రాజమౌళి కంటే ముందే 'అకాడమీ' సభ్యత్వం పొందిన టాప్-10 భారతీయులు!




గత దశాబ్ద కాలంలో అకాడమీ తన సభ్యత్వ పరిధిని అంతర్జాతీయంగా విస్తరించడం ప్రారంభించిన తర్వాత రాజమౌళి కంటే ముందే పలువురు ప్రముఖ భారతీయ దర్శకులకు ఓటింగ్ హక్కు కల్పించింది. 113 సం.ల భారతీయ సినిమా హిస్టరీలో ఆస్కార్స్ పిలుపు అందుకున్న టాప్-10 సినీప్రముఖుల గురించి వివరాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. సత్యజిత్ రే నుండి రాజమౌళి వరకు ఆస్కార్ -అకాడమీ-లో ఓటు హక్కు సాధించిన భారతీయ దిగ్గజాల వివరాల్లోకి వెళితే.... ప్రపంచ చలనచిత్ర రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆస్కార్స్ అవార్డులను నిర్వహించే -అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ అండ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్- నుండి ఆహ్వానం అందుకోవడం అనేది ఏ సినీ ప్రముఖుడికైనా అంతర్జాతీయంగా లభించే అత్యున్నత గౌరవం. ఇటీవలి కాలంలో దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు విశాల్ భరద్వాజ్ వంటి వారికి అకాడమీ ఓటు హక్కు కల్పిస్తూ ఈ ఏడాది ఎంపిక చేయడం భారతదేశంలో ఎంతో ఆసక్తిని రేకెత్తించింది. అయితే వీరి కంటే చాలా కాలం ముందే భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లిన పలువురు దిగ్గజ దర్శకులకు అకాడమీ నుండి ఈ అరుదైన గౌరవం, ఓటింగ్ హక్కు లభించాయి. సత్య జిత్ రే- మృణాల్ సేన్: భారతీయ సినిమా రంగానికి అంతర్జాతీయ వేదికపై మొట్టమొదటిసారిగా గొప్ప గుర్తింపు తెచ్చిన మాస్టర్ డైరెక్టర్ సత్యజిత్ రే. అకాడమీతో అత్యంత బలమైన అనుబంధం ఉన్న భారతీయ దర్శకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారు. రే అసాధారణ ప్రతిభను గుర్తించిన అకాడమీ సంస్థ 1992లో ఆయనకు అత్యున్నత -లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్- (గౌరవ ఆస్కార్) అవార్డును ప్రకటించింది. అప్పట్లో ఆయన తీవ్ర అనారోగ్యంతో కోల్‌కతాలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతుండటంతో అకాడమీ ప్రతినిధులు స్వయంగా అక్కడికే వచ్చి ఆయనకు ఆస్కార్ అవార్డును అందజేసి గౌరవించారు. సత్యజిత్ రే సమకాలీనుడైన సమాంతర సినిమా దిగ్గజ దర్శకుడు మృణాళ్ సేన్ కూడా చాలా ఏళ్ల క్రితమే అకాడమీ నుండి ఆహ్వానం అందుకున్నారు. భువన్ షోమ్, ఒక ఊరి కథ వంటి సామాజిక స్పృహ గల అద్భుత చిత్రాలను తెరకెక్కించిన ఈయనను అకాడమీ తన ఓటింగ్ ప్యానెల్‌లోకి ఆహ్వానించింది.

Printed, Published & Owned by Madala Venkata Seshagiri, Printed at M/S Bhanuprakash Power Printers, H.N. 4-9309, Osmansahebpet, Nellore - 524002
and Published from H.No. 20-11, Flat No 306, 3rd Floor, Nalanda Apartments, Tekkemitta, Nellore - 524003,
Editor, Mandala Venkata Seshagiri, RNI Regd. No : APTEL/2012/45871, Ph: 0861-2322688, Cell: 93980 90609, idhinijamNellore @gmail.com